ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఉదయం

★★★ Telephones : 74212, 74343



ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 66

విజయవాడ, సెప్టెంబరు 5, 1975 శుక్రవారం

6 పేజీలు
25 పైసలు

ప్రజాతంత్ర 7-9-1975

ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

* పద్మశ్రీ యన్. టి. రామారావుతో ప్రత్యేక ఇంటర్వ్యూ.
* వ్యాసరచన పోటీలో బహుమతులు పొందిన వ్యాసాలు.
* ప్రజాతంత్ర ప్రథమ సంపుటిపై సమగ్ర సమీక్ష.
* "అనంతం"లో శ్రీశ్రీ సినిమా నరదాలు, శ్రీమతి కమలాదాస్ నా కథ

20 పేజీలు - 50 పైసలు

నాంపల్లి స్టేషన్ రోడ్ — హైదరాబాద్

రాష్ట్రంలో అధికాహారోత్పత్తికి రైతులకు పరపతి సౌకర్యం

హైదరాబాదులో రాబీపంట పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ

కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ వాగ్దానం

ఖరీఫ్ సీజన్‌లో 10 లక్షల టన్నుల బియ్యం సేకరణకు

ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4— రైతాంగంలో ఎక్కువశాతంలోవున్న సన్నకారు, ఒక మాదిరి స్తోమతుగల వ్యవసాయదారులకు కాస్త పరిశోధనల ఫలితాలు అందకపోతే ఆహారం కొరతను దేశం ఎన్నడూ ఎదుర్కొనలేదని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పాడు.

నేడిక్కడ 1975-76 సంవత్సరపు రాబీ పంట ఉత్పత్తి కార్యక్రమాల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర మంత్రి ఈ విషయం చెప్పాడు. వ్యవసాయ ఉత్పత్తి హెచ్చింపుకు అవసరమైన పరపతి, విత్తనాలు, ఎరువులు, ఇతర ప్రోత్సాహకాలు కూడా సన్నకారు రైతులకు కల్పించాలనిఆయన అన్నాడు.

ఆహార అవసరాలుతీర్చడానికి జాతీయ కృషిగా వ్యవసాయాన్ని ఒక ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయవలసిన అవసరం గురించి శ్రీ రామ్ నొక్కి చెప్పాడు. ప్రతికూల పరిస్థితులున్న ప్రాంతాలపట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని తలపెట్టడం జరిగిందని, అది దృష్టిలో పుంచుకునే ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగిందిని, కేంద్ర మంత్రి తెలియజేశాడు.

వ్యవసాయంలో ముందడుగువేసిన ఆంధ్ర రైతులు, ప్రత్తి, చెరకు, సోయాబీను వంటి ఇతర వ్యవసాయపంటల ఉత్పత్తిని చేపట్టాలని, పరిశ్రమలకు ముడిసరుకుగా ఉపయోగించే ఇతర పంటల ఉత్పత్తిని కూడా చేపట్టాలని శ్రీ రామ్ సూచించాడు. ప్రధానంగా బియ్యం ఉపయోగించే పశ్చిమ బెంగాల్ ఈ సంవత్సరం పది లక్షల టన్నుల గోధుమలు ఉత్పత్తి చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుజేశాడు. అందువల్ల, ఆంధ్ర రైతులు కూడా పెద్ద ఎత్తున గోధుమ ఉత్పత్తి ఎందుకు చేయకూడదో కారణం కనిపించవనని శ్రీ రామ్ అన్నాడు.

ఆహారరంగంలో ఆంధ్రప్రదేశ్ చేసిన కృషిపట్ల ఆయన హర్షం వ్యక్తంచేసి, తుగురాష్ట్రాల అవసరాలు తీర్చడ లో తోడ్పడినందుకు ఆ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ చేస్తున్నకృషివల్ల తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్టు కేంద్రమంత్రి తెలియజేశాడు.

కేంద్రం నిల్వలకు ప్రస్తుత ఖరీఫ్ పంట నుంచి 10 లక్షల టన్నుల బియ్యం సేకరిస్తామని ముఖ్యమంత్రి తనకు వాగ్దానం చేశారని శ్రీ రామ్ తెలియజేశాడు.

ఆంధ్రప్రదేశ్ గనుక ఎక్కువ ఆహారం ఉత్పత్తిచేస్తే, పండ్ల ఉత్పత్తి ఎగుమతి రంగంలో దేశం ముందున్నట్టుగానే, ఇతరదేశాలకు బియ్యం ఎగుమతి చేసే అవకాశం పుందని కేంద్ర మంత్రి అన్నాడు.

ఋణసౌకర్యం కల్పనకు హామీ

ఖరీఫ్ పంటకు చేసినట్టుగానే రాబీ పంట తరుణంలో కూడా అవసరమైన పరపతి కల్పించడానికి తనశక్తికొలదీ కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చాడు. రాష్ట్రానికి అవసరమైన ఎరువులు పూర్తిగా సప్లయి చేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చాడు.

రాబీ రాష్ట్ర వ్యవసాయ మంత్రి

(మిగతా 3వ పేజీలో)

సిగ్నస్ రాశిలో కొత్త నక్షత్రం

చైనీస్ శాస్త్రవేత్తలు కూడా గమనించారట

పీకింగ్, సెప్టెంబర్ 4—ఏషియాగోలోని ఇటాలియన్ గ్రహవేధశాల కనుగొన్న సిగ్నస్ రాశిలోని కొత్త నక్షత్రాన్ని చైనీస్ సైన్స్‌అకాడమీకి చెందిన పీకింగ్‌లోని గ్రహవేధశాల కూడా కనుగొన్నట్టు నిన్న ఇక్కడ వెల్లడైంది.

ఆగస్టు 30వ తేదీ స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 10-45 గంటలకు ఈ గ్రహవేధశాల ఆ నక్షత్రాన్ని కనుగొన్నట్టు ఒకప్రకటనవల్ల తెలుస్తున్నది.

అన్సావార్తాసంస్థ సమాచారం ప్రకారం ఆకాశంలో కొన్ని వారాలపాటు లేదా నెలలపాటు ఒక్కసారిగా ఉజ్వలంగా ప్రకాశించి తిరిగి మామూలు స్థాయిలో ప్రకాశించే "నోవా" నక్షత్రాల జాతికి ఈ కొత్త నక్షత్రం చెందినదన్న ఇటాలియన్ ఖగోళశాస్త్ర పండితుల అభిప్రాయంతో పీకింగ్ పరిశోధకులు ఏకీభవించారు.

నవీన్ రాశిలో ప్రేలుడు ఫలితంగా 1942లో ఒక 'నోవా'కనిపించిన తరువాత ఉజ్వలమైన మరొక నోవా (కొత్త నక్షత్రం) కనిపించడం ఇదే మొదటిసారి అని చైనీస్ నిపుణులు భావిస్తున్నారు.

హైదరాబాద్‌లోనే టీచర్లకు నెలలుగా జీతాల బకాయిలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4— రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్‌లోనే ఉపాధ్యాయులకు అనేక నెలలుగా జీతాలు చెల్లించని పాఠశాలలుపున్నట్టు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వెలుగులోనికి వచ్చింది.

సనత్‌నగర్‌లో 'ఇంగ్లీషు ప్రిపరేటరీ' స్కూలు తెలుగు మీడియం సెక్షన్‌లో పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయినులకు మేనేజ్‌మెంటు గత 18 నూనాలుగా చేతనాలు చెల్లించడంలేదని వారొక పత్రికా ప్రకటన చేశారు.

గత సంవత్సరం మార్చి నెలనుంచి మేనేజ్‌మెంటు తమకు జీతాలు చెల్లించడం లేదని, ఈ విషయాన్ని విద్యాశాఖాధికారుల దృష్టికి, విద్యామంత్రి దృష్టికి తెచ్చినాకూడా ఫలితం లేకపోయిందని వీరు పేర్కొన్నారు.

ఈ పాఠశాలను ప్రభుత్వం గుర్తించిందని, సంవత్సరానికి 15 వేల రూపాయల గ్రాంటుకూడా ఇస్తున్నదని తెలుస్తున్నది.



న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్రాల సాంఘిక సంక్షేమ సంస్థల అధ్యక్షుల, సభ్యుల సమావేశాన్ని ప్రారంభించడానికి వచ్చిన ప్రధాని ఇందిరా గాంధీకి విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఏ. యాదవ్ స్వాగతమిచ్చినప్పటి ఫొటో

"యువతరాన్ని తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు వహించాలి"

"టీచర్స్ డే" సందర్భంగా రాష్ట్రపతి సందేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4— ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఒక సందేశం ఇస్తూ, యువతరానికి సరయిన దృక్పథాలనేలబరచి, వారి శీలాన్ని దిద్దితీర్చే బాధ్యతను, విధినిర్వహణ సేవా దృష్టులలో నెరవేర్చవలసిందిగా ఉపాధ్యాయులను కోరాడు.

రాష్ట్రపతి సందేశం పూర్తిపాఠం ఇలా వున్నది:

"ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశంలోని ఉపాధ్యాయులందరికి నా శుభాభినందనలు, శుభాకాంక్షలు అందజేయడానికి సంతోషంగా వున్నది."

సంఘంలో ఉపాధ్యాయుని స్థానం అనన్యమైనది. యువతరానికి సరయిన దృక్పథాలనలవరచి, వారి శీలాన్ని తీర్చి దిద్దేది ఉపాధ్యాయుడే కాబట్టి, ఉపాధ్యాయులు తమ బాధ్యతను అర్థంచేసుకొని, విధి నిర్వహణ, సేవాభావాలతో దానిని నెరవేర్చాలి. సంఘం, ప్రభుత్వం కూడా ఉపాధ్యాయులు ప్రాముఖ్యాన్ని గుర్తించి, వారికి సముచితమయిన గౌరవ హోదాలను ఇవ్వాలి.

"ఉపాధ్యాయుల జాతీయ సంక్షేమ నిధికి విరివిగా విరాళాలు యివ్వవలసిందిగా దేశంలోని పౌరులందరికి నేను విజ్ఞప్తిచేస్తున్నాను."

దేశంలోని లక్షలాది దళితవర్గాలవారికి ప్రయోజకనగరమయిన విద్యా విధానాన్ని వర్తింపచేయడంద్వారా మన విద్యా విధానాన్ని మార్చే కృషిలో ఉపాధ్యాయులు చైతన్యవంతమయిన పాత్రను నిర్వహిస్తారన్న నమ్మకాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా పంపిన సందేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ వ్యక్తంచేశారు.

"ఉపాధ్యాయుల సంక్షేమంపట్ల శ్రద్ధవహించాలి"

ముఖ్యమంత్రి సందేశం

హైదరాబాద్, సెప్టెంబరు 4—సమాజం వివేకవంతంగా తయారుకావడంలో ప్రధానమయిన నిర్మాణాత్మక విధి నిర్వహిస్తున్నారు కనుక ఉపాధ్యాయుని సంక్షేమంపట్ల సమాజమంతా శ్రద్ధవహించడ మవసరంఅని ఉపాధ్యాయదినోత్సవం సందర్భంలో ఇచ్చిన సందేశంలో ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఉద్బోధించారు.

వారి సందేశంలో ఇలా వుంది:

"గౌరవనీయమైన ఈ వృత్తి చేస్తున్న ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో నా హృదయపూర్వకమయిన అభినందన లందజేస్తున్నాను. సమాజంవివేకవంతంగా పరిణామం చెందడంలో ఉపాధ్యాయుడు కీలకమయిన నిర్మాణాత్మక పాత్రను నిర్వహిస్తున్నాడు. మొత్తం ఉపాధ్యాయుని సంక్షేమంపట్ల సమాజం అంతా శ్రద్ధవహించాలి.

"సమాజంలో ఉపాధ్యాయుల భద్రతకై చెప్పుకోతగిన పద్ధతులలో ఇప్పటి సంవత్సరాలు కాయకష్టం మీసం కృషి చేశాం. అయినా, వారికి సహాయపడే అవకాశాలు ఇంకా చాలా వున్నాయి.

"సమాజంలోని ఈ వర్గానికి ఇరోధికంగా సహాయం కొనసాగించడంద్వారా ఉపాధ్యాయుల శాశ్వత కృతజ్ఞతను ఉపాధ్యాయుల జాతీయ సంక్షేమ మండలి సంపాదిస్తుందన్న విశ్వాసం అశాభావం నాకు ఉన్నాయి."

ప్రభుత్వంతో సహకరించాలని ఉపాధ్యాయుల నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 4— రేపు జరిగే ఉపాధ్యాయ దినోత్సవాలలో ప్రభుత్వంలోను, ఇతర సంస్థలలోను సహకరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ సభ్యులు నిర్ణయించారు.

గౌరవనీయమయిన యీ వృత్తి బాధ్యతల నిర్వహణకు పునరంకితం అవుతామని యీరోజు ప్రకటన పూనవలసిందిగా ఉపాధ్యాయులకు ఈ యూనియన్ అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీ జి. లక్ష్మీనారాయణ, కె. సుందరరావు విజ్ఞప్తిచేశారు.

"ఇంత జోరు వర్షంలో స్కూలు చుంటదు, కాని దెబ్బ ఎడెంటెన్సు చేయించుకు రావాలి!"

వినాయక చతుర్థికి ఈ నెల 9న ప్రభుత్వ సెలవు

హైదరాబాద్, సెప్టెంబరు 4— వినాయక చతుర్థి సందర్భంగా ఈ నెల ఎనిమిదవ తేదీ సోమవారానికి బదులు తొమ్మిదవ తేదీ మంగళవారం నెలపునా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఉద్యోగుల సంఘాలు చేసిన విజ్ఞప్తుల ఫలితంగా ప్రభుత్వం ఈ మార్పు చేసింది.

"బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధరను హెచ్చించాలి"

కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు డెల్టాజిల్లాల మిల్లర్ల విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4 — బియ్యం ప్రొక్యూర్‌మెంటు ఆంధ్రప్రదేశ్‌తో సమానంగాఉన్న రాష్ట్రాలలో సమానంగా ప్రొక్యూర్‌మెంటు ధరను పెంచాలని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు డెల్టా జిల్లాల మిల్లర్లు నేడు విజ్ఞప్తిచేశారు.

కేంద్రమంత్రికి సమగ్రమైన వివరాలతో వినతిపత్రం సమర్పించుతూ తమకు వాటిల్లిన నష్టాలను కొంతవరకు పూరించుకోడానికి అస్కారంగల ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి చేసుకొనేందుకు అనుమతించాలని వారు విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రంలోని డెల్టా జిల్లాలో గిడ్డంగులలో మొత్తంమీద 40 వేల టన్నుల నూకలు పేడి వున్నాయని, వర్తకులు వర్తకులకి విక్రయించే ప్రాతిపదికపై సరకును విడుదలచేసుకొనే అనుమతి ఇవ్వవలసిందని కూడా ప్రభుత్వానికి మిల్లర్లు విజ్ఞప్తిచేశారు.

సమస్యలను పరిశీలించి తగ్గ చర్యలు గైకొనగలమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హామీ ఇచ్చారు.

కేంద్రమంత్రిని ఈ జిల్లాల ప్రతినిధులు కలుసుకొని వినతిపత్రాలు సమర్పించారు.

కృష్ణా జిల్లా : శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తి, శ్రీ జి. వి. గున్నయ్యశెట్టి.

పశ్చిమ గోదావరి . బి. హెచ్. రామచంద్రరాజు.

తూర్పు గోదావరి : శ్రీ జె. బి. శర్మ, గుంటూరు జిల్లా : శ్రీ కె. ఎల్. హనుమంతరావు, జి. సాంబశివరావు.

ప్రతినిధివర్గం రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ చోక్కారావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ ఇ. వి. రామిరెడ్డిని కూడా కలుసుకొన్నారు.

జాంబియా నేషనల్ యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్స్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ.జి. జులు సతీసమేతంగా న్యూఢిల్లీ వచ్చినప్పుడు ఉపరాష్ట్రపతి (శ్రీ బి. డి. జట్టి ప్రభృతులు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం

గోదావరినదికి వరద సూచన

నాందేడ్, సెప్టెంబర్ 4— నాందేడ్‌లోను, సమీప ప్రాంతాలలోను గత కొలది రోజులుగా కురిసిన భారీ వర్షాల ఫలితంగా గోదావరి నీటిమట్టం పెరుగుతున్నట్లు అధికారులు ప్రకటించి, పల్లపు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత స్థలాలకు తరలించారు.

కర్ణాటక రాష్ట్రంలో కొత్తగా నాలుగు మిల్లులను స్థాపించడానికి కేంద్రం అనుమతించినట్లు బెంగుళూరు వార్త.

పట్టణాలలో ఇళ్లస్థలాల స్పెక్యులేషన్ శోచనీయం

ప్రభుత్వం సహించబోదని కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4—పట్టణాలలోని ఇళ్ళస్థలాల విషయంలో భారీఎత్తున స్పెక్యులేషన్ కొనసాగుతుందనడం శోచనీయమని కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య అన్నాడు.

ఈ విధమైన అక్రమకార్యకలాపాల వల్ల పెద్దనగరాలలో స్థలాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఎంత చిన్న నివాసమైనాసరే పేదలు అందుబాటులో లేకుండాపోయిందని నిన్న ఇక్కడ ఆకాశవాణి కేంద్రంనుంచిప్రసారమైన రేడియో ప్రసంగంలో ఆయన వివరించాడు.

ఆయన ప్రసంగంలో ఇంకా ఈ కింది విషయాలు పేర్కొన్నాడు.

పెద్ద నగరాలలోని ప్రజలలో 25 శాతం మంది నివాసానికి ఏ మాత్రం యోగ్యం కాని మురికివాడలలో, రొచ్చుగుంటల వంటి ప్రాంతాలలో నివసిస్తున్నారు. పరోక్షపైపు మురికివాడల నరక సదృశ సంపన్నులు దేవేంద్ర భవనాలవంటి ఇళ్ళను నిర్మించడంకూడా కొనసాగుతూనే వున్నది.

ఇటువంటి పరిస్థితిని ఇంకెంతమాత్రం కొనసాగనీయరాదు.

పట్టణ ప్రాంతాల అభివృద్ధి క్రమ పద్ధతిలో సాగనందువల్ల నగరాలు అశాస్త్రీయంగా పెరిగిపోతున్నాయి.

పట్టణ ప్రాంతాలలోని ఇళ్ళస్థలాల కొనుగోలు, నవ సంపన్న వర్గాల నివాసానికై మహాసౌధాల నిర్మాణంలో గుప్త ధనం పెద్ద ఎత్తున వినియోగపడుతున్నదనేది జగద్విదితం.

ఆశించినంతగా లాభాలు రావు గనుక పేదలకై ఇళ్ళను నిర్మించడంలో ప్రైవేటు సంస్థలకు ఆసక్తిలేదు.

అందుచేత పాఠశాలలు, వైద్యశాలలు, పార్కులు, క్రీడాస్థలాల వంటి సదుపాయాలతో సహా బలహీన వర్గాలకు నివాస గృహాల నిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భారీఎత్తున చేపట్టడం అవసరం.

అటువంటి కార్యక్రమానికి అపారంగా నిధులు అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు, మునిసిపాలిటీలు అంత పెద్ద ఎత్తున నిధులను సమకూర్చుకోలేకపోతున్నాయి. అందుచేత అవసరమైన నిధులను సమకూర్చడానికి తగిన చర్యలు గైకొనడం ఆవశ్యకం.

సంగ్రహ వార్తలు

సిరిమావోపై ట్రాట్‌స్కీయిట్ నాయకుని తీవ్ర విమర్శ

కొలంబో, సెప్టెంబరు 4— శ్రీలంక నేషనల్ అసెంబ్లీలో ట్రాట్‌స్కీయిట్ నాయకుడు డాక్టర్ ఎన్.ఎం. పెరేరా నిన్న ఆగ్రహావేశాలతో ప్రసంగిస్తూ, ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే అమెరికన్ సామ్రాజ్యవాదులతో చేతులు కలిపి సోషలిస్టు లక్ష్యానికి ద్రోహం చేస్తున్నట్టు ఆరోపించాడు. మంత్రివర్గం మంచి తనను, పార్టీలోని తన ఇద్దరు సహచరులను తొలగించడానికి దారితీసిన సంఘటనల బట్టి తాను అరిసన విధానాన్ని అనుసరిస్తున్నాడని శ్రీమతి బండారనాయకే చేసే ప్రకటనలు అర్థరహితం కాగలవని ఆయన వ్యాఖ్యానించాడు.

వదంతులకు చైనా ఉప ప్రధాని ఖండన

టోక్యో, సెప్టెంబర్ 4 — హాంగ్‌చౌలోని ఫ్యాక్టరీలలో కార్మిక వివాదాలను పరిష్కరించడానికి సేనలను తరలించినట్లుగా వెలువడినవార్తలు "పెద్ద ఎత్తున ప్రచారమైన అద్భుత కల్పన" అని చైనీస్ ఉప ప్రధాని శ్రీ సియెన్-నియన్ ఖండించినట్లు నిన్న పీకింగ్ నుంచి జపనీస్ పత్రికా ప్రతినిధి పంపిన వార్తలు తెలుపుతున్నాయి.

ప్రపంచ వార్తా సంస్థలపై పోర్చుగీస్ సైనికాధికారి వ్యాఖ్య

లిస్బన్, సెప్టెంబర్ 4— పోర్చుగీస్ అతివాదవర్గం ప్రముఖ సైనికాధికారి ఒకరు పోర్చుగల్‌కు నాల్గవ ప్రధానమైన నాన్-కమ్యూనిస్టు ప్రపంచ వార్తాసంస్థలు వక్రంగా చిత్రిస్తున్నవని ఆరోపించాడు. అడ్మిరల్ కాంటినో లీమా సమావేశంలో పాల్గొని, ఇక్కడికి తిరిగిరాగానే ఒక ప్రకటనచేస్తూ, స్వాతంత్ర్యాన్ని కోరే కార్యక్రమానికి తగిన చర్యలు గైకొనడం ఏ జాతినైనా నిందించడం ఈ వార్తా సంస్థలకు పరిపాటి అని వ్యాఖ్యానించాడు.

రాష్ట్రానికి త్వరలో రెండు సిమెంటు ఫ్యాక్టరీలు

ఢిల్లీ అనుమతి విషయంలో శ్రీ పాయ్ హామీ

హైదరాబాద్, సెప్టెంబరు 4— తాండూరు, అదిలాబాద్‌లలో సిమెంటు ఫ్యాక్టరీల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం చేసిన ప్రతిపాదనను త్వరగా అనుమతించగలమని కేంద్ర పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు హామీ ఇచ్చారు.

విమానాశ్రయంలో తనను కలుసుకున్న రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి, కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్యలకు శ్రీ పాయ్ పై హామీ నిచ్చారు.

(శ్రీ పాయ్ బెంగుళూరు వెడుతూ దారిలో ఇక్కడ కొద్దిసేపు ఆగారు.

నెలకొల్పనున్న సిమెంటు ఫ్యాక్టరీలకు 23 కోట్ల రూపాయల వ్యయం అవుతుంది. ఒక్కొక్క ఫ్యాక్టరీ ఏడాదికి నాలుగు లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి చేస్తుంది.

ఎర్రగుంట్లలో సిమెంటు ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రం ఇప్పటికే అనుమతి మంజూరు చేసింది.

80 మంది ఉపాధ్యాయులకు జాతీయ బహుమతులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4— ఈ సంవత్సరం జాతీయ బహుమతుల నిమిత్తం ప్రభుత్వం 80 మంది ఉపాధ్యాయులను ఎన్నికచేసింది.. ఎన్నికచేసిన వారిలో 48 మంది ప్రాథమికోపాధ్యాయులు, 27 మంది సెకండరీ ఉపాధ్యాయులు అయిదుగురు సంస్కృతాధ్యాపకులు.

సంస్కృతాన్ని బోధించే ఉపాధ్యాయులతోసహా మొత్తం 23 అవార్డులను రాష్ట్రాలనుంచి సిఫారసులు అందిన అనంతరం ప్రకటిస్తారు.

ప్రతి ఉపాధ్యాయునికి యోగ్యతా పత్రం, పతకం, వెయ్యిరూపాయల నగదు బహుమతి ఇస్తారు.

నేడు ప్రకటించిన అవార్డులలో 1958 లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత ఇప్పటివరకు 1572 మందికి లభించాయి.

కాంగ్రెసులోని వెనుకబడిన తరగతుల జిల్లా సంఘాల కన్వీనర్ల సమావేశం వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 4 — కాంగ్రెసు పార్టీలోని జిల్లా వెనుకబడిన తరగతుల సంఘాల కన్వీనర్ల సమావేశం యీ నెల 11వ తేదీన జరపవలసివున్నది. కాని అది వాయిదాపడిందని రాష్ట్ర కన్వీనరు శ్రీ టి. నాగేశ్వరరావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, సెప్టెంబరు 4— తన భార్య శ్రీమతి మంగాయమ్మ అస్వస్థత కారణంగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తన ఢిల్లీ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు.

సైనిక వ్యయం 10 శాతం తగ్గింపుకు రష్యా సూచన

జనరల్ అసెంబ్లీలో అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 4— అయిదు అగ్రరాజ్యాలు తమ రక్షణ వ్యయాన్ని 10శాతం చొరకు తగ్గించాలని, ఆ విధంగా మిగిలే 200 కోట్ల డాలర్లను పేదదేశాలు, వర్ధమాన దేశాలకు ఇరోధికంగా సహాయం చేయడానికి వినియోగించవచ్చునని సోవియెట్ ప్రతినిధివర్గం నాయకుడు జాకోబ్ మాలిక్ నిన్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో సూచించారు.

నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నెలకొల్పాలనే వర్ధమాన దేశాల అభ్యర్థనను ఆయన పూర్తిగా బలపరచారు. పెరుగుపడిన అంతర్జాతీయ పరిస్థితి, ఆర్థిక సంబంధాలను పెరుగుపరచుకోవడానికి అనువైనదని ఆయన అన్నారు.

తమ ప్రతిపాదనను బలపరచవలసిందిగా వర్ధమాన దేశాలను ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐక్యరాజ్యసమితిలో ఆర్థికాభివృద్ధి సమస్యల విషయంలో ప్రస్తుతం చూపుతున్న శ్రద్ధను నిరాయుధీకరణ సమస్యల విషయంలో కూడా చూపేపక్షంలో, ప్రస్తుతం ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిపోగలదని. అంతర్జాతీయ సమ్యతను వ్యతిరేకిస్తున్నవారు సమితిలోని అధికసంఖ్యాక దేశాల వాణిని పాటించకతప్పదని ఆయన అన్నారు.

1975 సెప్టెంబర్ 5 శుక్రవారం	1975 సెప్టెంబర్ 6 శనివారం
శ్రీ రాక్షస నామ సంవత్సర శ్రావణ బ॥అమావాస్య:రా॥ 12-45 మఘ: సా॥ 3-45 వ: శే. ఉ॥ 6-37వరకు రా॥ 10-45 మొ 12-09 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద శు॥పాడ్యమి:రా॥ 3-52 పుబ్ద: మ॥ 12-41 వ: సా॥ 6 57 నుంచి 8-21 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

పోర్చుగల్ సంక్షోభం

ప్రధాని పదవినుంచి జనరల్ గొన్‌సాల్వెజ్‌ను తొలగించినప్పటికి పోర్చుగల్‌లో రాజకీయ సంక్షోభం పరిష్కారం కాలేదు. ఇందుకు కారణం ఆయనను అంతకంటె పెద్ద పదవికి—సాయుధదళాల ప్రధాన సేనానిగా నియమించడమే. దీన్ని సైన్యంలో కూడా పలువురు వ్యతిరేకించడమే.

పోర్చుగల్‌లోని అత్యున్నత స్థాయి నాయకత్రయంలో ఒకరు ప్రెసిడెంట్ గోమెజ్, మరొకరు అంతరంగిక భద్రతా దళాల అధిపతి కార్వాల్హో కాగా, మరొకరు జనరల్ గొన్‌సాల్వెజ్. వీరందరు వామపక్ష అభిమానులే అయినా, జనరల్ గొన్‌సాల్వెజ్ ప్రత్యేకించి కమ్యూనిస్టు పక్షపాతిగా పేరు పొందారు. ఈయన ప్రధానిగా పుండడంవల్ల మొత్తం దేశంలో కమ్యూనిస్టు ప్రాబల్యం పెరగగలదన్న భయానుమానాలు సోషలిస్టు, తదితర మధ్యమవాద పక్షాలలోను, వారిని అత్యధిక సంఖ్యాబలంతో ఎన్నికలలో గెలిపించిన ప్రజాబాహుళ్యంలోను కలిగాయి.

ఇంతేకాదు. సైనికదళాలలో కూడా జనరల్ గొన్‌సాల్వెజ్ పట్ల తీవ్ర వ్యతిరేకత వున్నది. ఆయనను అభిమానించే సైనిక దళాలు లేకపోలేదుగాని, దేశంలోని నాలుగు మిలిటరీ మండలాలలో మూడింటి అధిపతులు ఆయనను వ్యతిరేకించారు. ఫలితంగా దేశంలో ఆయనను ప్రధాని పదవినుంచి తొలగించాలని ఆందోళన జరిగింది. ప్రదర్శనలు, కొట్లాటలు, జనసమ్మర్దం జరిగాయి. మిశ్రమ ప్రభుత్వంనుంచి సోషలిస్టులు, పాప్యులర్ డెమొక్రాట్లు వైదొలగారు. గొన్‌సాల్వెజ్‌ను తొలగిస్తే తప్ప తిరిగి ప్రభుత్వంలో పాల్గొనబోమని వారు స్పష్టం చేశారు.

దీనితో, మధ్యమవాదిగా పేరుపొందిన ప్రెసిడెంట్ గోమెజ్ ప్రధాని పదవినుంచి గొన్‌సాల్వెజ్‌ను తప్పించి ఆయనను సాయుధ దళాల సర్వసేనానిగా నియమించారు. ప్రధానిగా నౌకాదళాధిపతి అడ్మిరల్ అజెవీడోను నియమించారు. కాని, ఈ నియామకాలను సైన్యంలో పెక్కుమంది సీనియర్ అధికారులు అంగీకరించలేదు. ముఖ్యంగా గొన్‌సాల్వెజ్‌ను తమ పైఅధికారిగా నియమించడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు.

కొత్త ప్రధాని అజెవీడో విస్తృతప్రాతిపదికపై కొత్తప్రభుత్వాన్ని ఏర్పరచగలనని ప్రకటించారు. గొన్‌సాల్వెజ్‌ను ప్రధానిపదవినుంచి తొలగిస్తేనే తాము తిరిగి ప్రభుత్వంలో చేరగలమన్నది సోషలిస్టుల వాదం. కనుక ఇప్పుడు వారు అజెవీడో ఏర్పరచగల ప్రభుత్వంలో చేరగలరనే ఆశించవచ్చు. ప్రధాని అజెవీడోను మొన్న సోషలిస్టు, పాప్యులర్ డెమొక్రాట్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు కలుసుకుని చర్చలు జరపడాన్ని బట్టి, కొత్త మిశ్రమ ప్రభుత్వం ఏర్పడగల అవకాశాలు కనిపిస్తున్నాయి.

కాని, ఇంతకంటె పెద్ద సమస్య గొన్‌సాల్వెజ్ కొత్త పదవికి సంబంధించినట్టిది. సైన్యంలో పలువురు తనను వ్యతిరేకిస్తున్నందున ఆయన తప్పుకుంటారా? కాని, లిస్బన్ ప్రాంతంలోను, కార్మికవర్గంలోను ఆయన పట్ల అభిమానం పుష్కలం కనుక, కమ్యూనిస్టులు ఆయనను సమర్థిస్తున్నారు కనుక ఇది జరుగుతుందని తోచదు. ఈ పరిస్థితికి అన్ని రాజకీయపక్షాలు, సైన్యంలోని అన్ని వర్గాలు తగిన పరిష్కారమార్గాన్ని కనుగొనలేకపోతే ఇప్పటి సంక్షోభం తీవ్ర సంఘర్షణగా పరిణమించవచ్చు. పోర్చుగల్‌లో తిరుగుబాటు జరిగిన పదహారు నెలల తర్వాత కూడా రాజకీయంగా పరిస్థితులు కుదుటపడక పోవడం విచారకరం.

బొంబాయిలో చక్కెర ధర పెరుగుదల

బొంబాయి, సెప్టెంబరు 4— బొంబాయిలో నిన్న టోకు, రిటెయిల్ మార్కెట్లలో చక్కెరధర బాగా పెరిగింది.

టోకు మార్కెట్‌లో "సి" రకం చక్కెర క్వింటాల్ మొన్న 478 నుంచి 500 రూపాయలకు పెరిగింది. రిటెయిల్‌ధర కిలో 4—80 నుంచి 5—10 రూపాయలకు పెరిగింది.

"ఆత్యయిక పరిస్థితి ఎందుకు?"

ప్రధానిచే ఇంగ్లీషు పుస్తకం విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4— ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జీవిత చరిత్రల రచయిత, స్వాతంత్ర్య యోధుడు శ్రీ ఎం. చెంచయ్యనాయుడు ఆంగ్లంలో వ్రాసిన "వై ఎమర్జన్సీ?" అనే గ్రంథాన్ని ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న విడుదల చేశారు.

ఆత్యయిక పరిస్థితి ఎట్టి పరిస్థితులలో ప్రవేశపెట్టినది, దేశంలోని బలహీన వర్గాల ప్రయోజనానికి అమలు జరుగుతున్న వివిధ కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఈ గ్రంథాన్ని సకాలంలో ప్రచురించినందుకు శ్రీ నాయుడును ప్రధాన మంత్రి అభినందించారు.

రైల్వేశాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి 70 వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ గ్రంథాన్ని ఆయనకు శ్రీ నాయుడు అంకితం ఇచ్చారు.

భూ సంస్కరణల కేసులపై కోర్టులలో తీర్పులు

సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4— భూస్వాములు చట్టాలను తప్పించుకునేందుకు చేసే ప్రయత్నాలను పక్కుచేయడానికి భూ సంస్కరణలకు సంబంధించిన చట్టాలకు వివరణలు ఇవ్వాలని సుప్రీంకోర్టు నిన్న కోర్టులను విజ్ఞప్తిచేసింది.

రాజ్యాంగరీత్యా లక్ష్యంగా గల సాంఘిక, ఆర్థిక విప్లవాన్ని అర్థవంతం చేసేందుకు వ్యవసాయ సంబంధమైన చట్టాలను అర్థవంతంగా రూపొందించాలని వివరించాలని, అమలుపరచాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. ఆర్. కృష్ణ అయ్యర్ ఒక తీర్పుచెబుతూ పేర్కొన్నారు.

పంజాబ్, హర్యానా హైకోర్టు తీర్పును వ్యతిరేకంగా హర్యానా ప్రభుత్వం పెట్టిన రెండు అప్పీళ్లను సుప్రీంకోర్టు స్వీకరిస్తూ పై విధంగా వ్యాఖ్యానించింది.

అంతకుముందు పంజాబ్, హర్యానా హైకోర్టు ఇద్దరు భూస్వాముల రిట్ పిటిషన్లను అనుమతిస్తూ, బహుమతి క్రింద ఇచ్చివేసిన భూములను పంజాబ్ కౌలారీ రక్షణ చట్టంలోని 19 'బి' సెక్షన్‌లోని అంశాలు పరిధిలోనివని ధృవీకరించింది.

ఇద్దరు భూస్వాములలో ఒకరు తన మిగులు భూమిని కుమారునికి బహుమతిగా ఇవ్వడం ద్వారా సీలింగ్‌ను ఉల్లంఘించడానికి ప్రయత్నించారు.

జిల్లా కలెక్టరు ఈ విషయంపై దర్యాప్తు జరిపి, అతనికి 117 బిఘాల మిగులు భూమివున్నట్టు ప్రకటించారు. దానిపై కలెక్టరు ఉత్తర్వును సవాలు చేస్తూ భూస్వామి హైకోర్టులో దావా వేశారు.

సుప్రీం కోర్టు అపీలులో రాష్ట్రప్రభుత్వం పాల్గొంది.

రైలు, ట్రక్కు ఢీ కొని ఇంజన్ డ్రయివరు మృతి

ఈశాన్య సరిహద్దు రైల్వేలో

గౌహతి, సెప్టెంబరు 4— కతిహార్‌కు సుమారు 92 కిలోమీటర్ల దూరంలో ఈశాన్య సరిహద్దు రైల్వేలోని పోర్బెసిగంజ్ స్టేషన్ సమీపంలో కాపలా లేని గేటుపై మొన్న సాయంత్రం దాటుతున్న ట్రక్కును ప్రయాగ ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో ఎక్స్‌ప్రెస్ రైలు డ్రయివరు అస్పత్రిలో చనిపోయాడు.

రైలు పోర్టర్, ట్రక్కు డ్రయివరు, హెల్పరు గాయపడగా, అస్పత్రిలో చేర్పించిన నిన్న విడుదలచేసిన రైల్వే ప్రకటనలో పేర్కొన్నారు.

చనిపోయిన డ్రయివరుకు ఇటీవలే అ రైల్వే జనరల్ మేనేజర్ అవార్డు బహూకరించారు.

"లారీ ప్రమాదంలో స్త్రీకి గాయాలు

విజయవాడ, సెప్టెంబరు 4— నేటి ఉదయం బందరు రోడ్డులో ఇక్కడకు సమీపంలోని కామయ్యతోపువద్ద జరిగిన లారీప్రమాదంలో 32 ఏళ్ళ వయసుకల రాజమ్మ అనే స్త్రీ గాయపడింది.

ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. కోలుకొంటున్నది.

నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని బాధ్యత

[నేడు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా దాని ప్రాముఖ్యాన్ని వివరించే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము. —ఎడిటర్]

ఆధునిక మానవ జగత్తు అన్నిరంగాలలోను అభ్యుదయ పథంలో శరవేగ పురోగమనాన్ని సాధిస్తున్న ఈ యుగ ప్రభావం అధ్యాపక వృత్తిలోని మేధావుల అంతిమ లక్ష్యాలను మహోన్నత స్థాయికి కొనిపోయింది. ఉపాధ్యాయునికి భారత దేశం త్రిమూర్తులకంటె అతీతమైన స్థానాన్ని ప్రసాదించింది. పరబ్రహ్మ స్వరూపంలో సాక్షాత్కరించిన అధ్యాపకుని విశిష్ట వ్యక్తిత్వం తులనికి, మతానికి, దేశానికి, రాజకీయానికి అతీతమై ప్రపంచ కళ. ఋషుల స్థాయిని సహితం అధిగమించిందా? అని అనిపించింది.

ప్రాచీన యుగంలో అక్షరజ్ఞానంతోపాటు అస్త్ర శస్త్ర విద్యలను, ఆయుర్వేద విజ్ఞానాన్ని దిగంతరాల పరిజ్ఞానాన్ని, భౌతిక రసాయనిక ఆధ్యాత్మిక తత్వానుభూతులను ప్రసాదించిన అంచరిని ప్రపంచం గుర్తుతెచ్చుకుగా భావించి ఆరాధించింది.

కీర్తిశేషులు, మహాపండితులు, తత్వవేత్త డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ సంప్రదాయ బద్ధంగా నిర్వహింపవచ్చిన ఉపాధ్యాయమహోత్సవంలోనైనను, విశిష్టతను, ఆవశ్యకతను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తించడంలో అధ్యాపక వృత్తిని అవలంబిస్తున్నవారి బాధ్యతలుకూడా పెరిగినవి.

నవభారత నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ప్రధానమైనదని, కీలకమైనదని మేధావులు, ఆలోచన నాయకులు అంగీకరించారు. యాంత్రిక విజ్ఞానావశ్యకతను, వస్తూత్పత్తిని, వ్యవసాయ రంగంలో సాధించవలసిన ప్రశాంత విప్లవాన్ని గుర్తించిన మనదేశం విద్యకు విస్తృతమైన, బహుముఖమైన నిర్వచనాలనిస్తూ ఉపాధ్యాయుల విద్యుక్త ధర్మాలు పెరిగినట్టు భావిస్తున్నది.

గతంలో ఉపకార వేతనాలతైనా దోచుకొని ఉపాధ్యాయుల వేతనాలలో కొంత సంతృప్తి కనిపిస్తున్నది. పనివీ విరమణ చెందక కొంత ఆర్థిక సహాయం కూడా కనిపిస్తున్నది.

రాష్ట్ర విద్యాశాఖాధ్యక్షుడు ప్రారంభంలో కోటి రూపాయలతో రాష్ట్ర ఉపాధ్యాయ సంక్షేమ నిధిని ఏర్పాటుచెయ్యాలని సంకల్పించారు. రాష్ట్రాలకంగా పది లక్షల రూపాయలనిధి చేకూర్చాలని కృషిచేస్తున్నారు. ప్రతి జిల్లాలోను జిల్లా స్థాయిలో ఇట్టి నిధులు ఎప్పుడవలసిన అవసరత వున్నది.

ప్రతి సంవత్సరం సమిరి, జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రోత్సహించడం ఒక సత్కార్య క్రమంగా రూపొందింది. రాష్ట్రపతి అవార్డులు పుండనే వున్నవి.

ఉపాధ్యాయులను ఇంకా ఎన్నో కారణాలున్న వసతులలో వివాదంలేదు. పాఠ్యగ్రంథాలు, ప్రణాళికలు వాటి నిర్ణయాలలో ఉపాధ్యాయుల ఆలోచనలు, సంప్రదింపు పాటించవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించబడున్నది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, దన్నత విద్యాలయాల సంఖ్య పెరుగుతున్నా, ఉపకరణాలు, విద్యాలయాలను విధిగా పుండవలసిన కట్టడాలు, పిల్లలకు కనీసం మధ్యాహ్న భోజన వసతులను కల్పించడంలో ఎనలేని చిక్కులను ఎదుర్కొనవలసి వస్తున్నది.

దన్నత విద్యాలయాలలోనే సాంకేతిక విద్యను ప్రవేశపెట్టవలసిన తక్షణావసరాన్ని విద్యాశాఖ గుర్తించబోతున్నది. విశ్వ విద్యాలయాల పాఠ్య ప్రణాళికలలో మానవ జీవన విజ్ఞానానికి అనువైన, అవసరమైన, ప్రధానమైన ఆధునిక ప్రపంచానికి అమోదకరమైన అంశాలను ప్రవేశపెట్టవలసి వున్నది.

విజ్ఞానపూరితమైన విద్య గుణితాలంకే పరిమితం కాదు. మానవుడు చంద్రగోళంలో సంచరిస్తున్నాడు. శూన్యంలో పరిభ్రమిస్తున్నాడు. వైజ్ఞానిక రంగంలోని అనుక్షణ పురోభివృద్ధిని, ప్రపంచదేశాల వర్తమాన చరిత్రను అవగాహన చేసుకొంటూ ఉజ్వల భవిష్యత్తును సృష్టించే బాధ్యత ఉపాధ్యాయునిది.

సంగీతం, సాహిత్యం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పం, తపస్సు, యోగం, ధ్యానం, వైద్యం, భౌతిక బగోళ పరిజ్ఞానాలన్నీ ఉపాధ్యాయుని ఆత్మవిష్కరణలు, ఈ సత్యంలోని అంతరార్థాలను ప్రజలందరు గుర్తించాలి. తమ పిల్లలను విశ్వవ్యాపికరమైన విజ్ఞానాన్ని ప్రసాదించేమహా పురుషులుగా తీర్చిదిద్దుతున్నారని విశ్వసించాలి, ప్రకటిస్తాలు, అధికారి యంత్రాంగాలు సయితం అదే దృక్పథంలో చూడాలి. అట్టి మహోన్నత దృష్టిని వారికి కలిగించే సామర్థ్యం ఉపాధ్యాయులకు పుంటారి. అందుకే అధ్యాపకులు వృత్తిలో అడుగు పెట్టకముందు తమ్ము తాము తెలుసుకోవాలి. నిరుపమానమైన జీవిత విధానం అవలంబించాలి.

సత్యం, ధర్మం, న్యాయం నీతి వేరు కావు. ఇవి ఉపాధ్యాయునిలోనే మూర్తీభవించినవి. సత్యమే గురువు. ధర్మమే ఉపాధ్యాయుడు, న్యాయమే అధ్యాపకుడు. నీతియే అతని జీవితం. సన్మానాలు, బహుమానాలు లౌకికాలిక ప్రోత్సాహాలు. ఈ అన్నిటికీ మించిన మానవారీతమైన ధ్యేయాన్ని గుర్తుపు, సాధిస్తున్నాడు. అధ్యయన మొక మహాయోగం. విద్యార్థులే యోగులు.

ఏదేశమైనా అంతర్జాతీయ రంగంలో మహోన్నత స్థానాన్ని ఆక్రమించినదంటే ప్రధాన కారకులు అధ్యాపకులు. ప్రజానీకాన్ని ఉన్నతోన్నత దశలకొనిపోయే ఉపాధ్యాయుల ఉత్సవం అఖండ ప్రపంచానికే మహోత్సవం; ప్రతిపౌరునికి బ్రహ్మోత్సవం.

—శ్రీ కె. సభా

ఉర్దూ కవి మీర్‌యూనీస్ స్మృత్యర్థం సెప్టెంబర్ 4 లేదిన విడుదలైన 25 పైసల తపాలా బిళ్ళ

మధ్యప్రదేశ్‌కు చెందిన వీరాంగన అహల్యాబాయి హోల్కార్ స్మారకార్థం సెప్టెంబరు 1వ లేదిన విడుదలైన 25 పైసల తపాలా బిళ్ళ

సర్వస్వం కోల్పోయిన బీహార్, ఒరిస్సా వరదబాధితులకు పూర్తి సహాయం

శ్రీ బారువా, శ్రీ రఘునాథరెడ్డిల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4— బీహార్‌లో వరదలకు గురై నవారి కష్ట నష్టాలను తొలగించడానికి అవసరమైన సహాయం చేయవలసినదని ప్రజలందు ప్రత్యేకించి కాంగ్రెసు వాదులను, అధిమానులను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా నిన్న విజ్ఞప్తిచేశారు.

పెద్దఎత్తున వరదలు రావడం వల్ల బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌లలో విపరీతమైన నష్టం సంభవించిందని, ఇప్పుడు సరియైన ఆహారం లేకపోవడం, అంటువ్యాధుల ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారని ఇక్కడ చేసిన ఒక ప్రకటనలో శ్రీ బారువా పేర్కొన్నారు. ఆ బాధితులకు సహాయం చేయడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేయగలిగినదంతా చేస్తున్నాయని, నిస్సహాయులైన ఆ ప్రజలకు సహాయం కల్పించడానికి తమ శక్తికొలది తోడ్పడడం అందరి విధి అని, వారు ఇళ్ళు, పంటలు, పశువులు, వస్తువులు సర్వస్వం కోల్పోయారని అయన తెలియచేశారు.

నగదు, వస్తు రూపంలో సహాయం సేకరించడానికి తమ శక్తికొలది కృషి చేయాలని శ్రీ బారువా కాంగ్రెసువాదులకు విజ్ఞప్తి చేశారు.

కార్మికులకు కేంద్ర కార్మిక మంత్రి విజ్ఞప్తి

బీహార్, ఒరిస్సాలో వరదముంపుకు గురై సర్వస్వం కోల్పోయినవారి బాధలు తొలగించడానికి కనీసం ఒకరోజు వేతనం విరాళంగా యివ్వవలసిందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నిన్న కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఆ మూడు రాష్ట్రాలలోను వరదల వల్ల వేలాది ప్రజలు తమ ఇళ్ళు కోల్పోయారని శ్రీ రెడ్డి నిన్న ఇక్కడ చేసిన ఒక ప్రకటనలో తెలియచేశారు. అనేకమంది తమ ఆప్తులను కోల్పోయారని, పిల్లలు అనాథలయ్యారని, రైతులు తమ పంటలు కోల్పోయారని పట్టణాలలోని కార్మికులు తీవ్ర నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనవలసి వచ్చింది అయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవంనాడు ఉపాధ్యాయుల ప్రతిజ్ఞ

హైదరాబాద్, సెప్టెంబర్ 4— రేపు జరిగే గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు ఈ రెండు ప్రతిజ్ఞ తీసుకుంటారు.

సత్ప్రవర్తన కలిగిన, ప్రతిభావంతులయిన పౌరులుగా విద్యార్థులను రూపొందించడంలో నా విధ్యుక్త ధర్మనిర్వహణ యందు దీక్ష, పట్టుదలతో కృషిచేసి, విద్యాలయాన్ని ఆదర్శవంతంగా నిర్వహించాలని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

బలిమెల ఆనకట్టవద్ద 10 గేట్లు అమర్చేపని

తుంగభద్ర స్టీల్ ప్రాజక్టుకు అప్పగింత

భువనేశ్వర్, సెప్టెంబర్ 4— బలిమెల ఆనకట్ట వద్ద పదిగేట్లను అమర్చే పనిని ప్రభుత్వ రంగంలోని సంస్థ అయిన తుంగభద్ర స్టీల్ ప్రాజక్టుకు ఒరిస్సా ప్రభుత్వం అప్పగించింది.

ఈ గేట్లను నిర్మించి, అమర్చడానికి 1.40 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. అధికార పక్షాలు చెప్పినదాన్ని బట్టి ఈ పని 1977 మార్చినాటికి పూర్తి అవుతుందనుకొంటున్నారు.

ఆనకట్టమీదుగా ప్రవహించే నీటిని, దాని రిజర్వాయరులో 505.3 మీటర్ల మట్టం వరకు నిలవచేయడానికి ఈ గేట్లు ఉపయోగపడతాయి. ఈ రిజర్వాయరులో ప్రస్తుతం 432 మీటర్ల మట్టం నీటిని నిలవ చేయగలుగుతున్నారు.

నెల్లూరు బస్‌స్టాండ్ మొదటిదశ అక్టోబర్‌లో ప్రారంభం

ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ నరసింగరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, సెప్టెంబరు 4— నెల్లూరులో 21 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న బస్సుస్టేషన్ కాంప్లెక్స్‌లో 51 శాతం పూర్తయిందని దీనిలో తొలి దశకు వచ్చే అక్టోబరులో ప్రారంభోత్సవం చేయగలమని ఆర్. టి. సి. డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ పి. వి. అనంత మూర్తిగారు, నెల్లూరు మునిసిపాలిటీ సహకారంతో నెల్లూరులోని రెండు బస్సుస్టాండులను అభివృద్ధి చేయడానికి కృషిజరుగుతున్నట్టు చెప్పారు.

కారెడి విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు ఆర్. టి. సి. బస్సు సౌకర్యాలు కల్పించాలని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి సూచించారు.

జిల్లాలోని యాత్రాకేంద్రాలయిన నరసింహకొండ, జెన్నవాడలకు ఆర్. టి. సి. సర్వీసులు ఏర్పాటుచేయాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. పాపిరెడ్డి కోరారు.

ఈ సమావేశానికి చెబ్రోలుపట్ల శ్రీ జి. రామచంద్రారెడ్డి, డి. రామగోపాలరెడ్డి, శ్రీ ఎన్. వెంకటరత్నంనాయుడు ప్రభృతులు కూడా హాజరైనారు.

"ఉపాధ్యాయ సంక్షేమ నిధిని ఉపాధ్యాయులనుంచే సేకరించడం తగునా?"

ఉపాధ్యాయుల సంక్షేమానికి నిధిని ఏర్పాటుచేయడం హర్షించతగినవిషయమే. కాని, అనిధికి లక్షలాది రూపాయల టికెట్టు ముద్రించి చేసేజిమ్మెంట్లు, డిపార్టుమెంట్ల ద్వారా పంపడం జరిగినది. ఇతర నిధులను పబ్లిక్ నుంచి వసూలు చేసేవారు. ఈ నిధి విషయం వచ్చేసరికి ఏమీ పట్టించుకోనక, ఉపాధ్యాయులకే వాటిని అంటగట్టి, వారినుంచే సొమ్మును నిర్బంధంగా వసూలుచేస్తున్నారు.

డిపార్టుమెంట్లు, మేనేజిమెంట్లు ఉపాధ్యాయుల సంక్షేమ నిధి వసూళ్ళను ఉపాధ్యాయులనుంచి చేయడంకాదుపడవలెనని, ఇతరులనుంచి వసూలుచేయడానికి అంతరిలోపాటు ఉపాధ్యాయుల సహకారం కూడా తీసికొనేట్టు చూడవలెనని. అప్పుడే ఉపాధ్యాయుల సంక్షేమంపట్ల జాతి తన కర్తవ్యాన్ని నెరవేర్చినట్టు అవుతుందని విజ్ఞప్తి చేస్తున్నాము.

కె. నారాయణరావు, ఎ. వెంకటస్వామి.
అధ్యక్షు, కార్యదర్శులు, రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, విజయవాడ

జనవాక్యం

కవుతరంలో రెండు బస్సు షెల్టర్ల ఆవశ్యకత

కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా కవుతరం గ్రామ జనభా ఎనిమిదివేలు. గ్రామం పైటు పొడవున రోడ్డుకు ఇరువైపుల విస్తరించి వున్నది. ఆంధ్రప్రదేశ్‌కి సమీపాన వున్న బస్‌స్టాప్ గ్రామంలోని ఎక్కువ మంది ప్రయాణీకులకు అందుబాటులో వున్నది. అట్టి బస్‌స్టాప్‌లో బస్సులను గతనెల 18వ తేదీ నుంచి నిలపడం లేదు.

ఆర్. టి. సి. వారు ఇటీవల నిర్మించిన షెల్టరు గ్రామ ప్రజలు అందరికీ అందుబాటులో లేదు. దాని పరిసరాలలో, వగరలో ఇండ్లులేవు. సాధుగ్రిహీ దిగినవారికి సహాయంచేయడానికి కూలీలెవరు వుండరు. రాత్రిపూట దిగిన స్త్రీ ప్రయాణీకులకు రక్షణ లేదు. ఇక్కడ దిగి వారు నాలుగు పర్లాంగుల దూరం గ్రామంలోని చివరి ప్రాంతాలకు వెళ్ళవలసి వున్నది. కేంద్రం కాని చోట, మారుమూల ప్రభుత్వంవారు బస్సు షెల్టరును నిర్మించి కవుతరం ప్రజలకు చాలా బాధకలిగించారు. అది అందరికీ అందుబాటులో లేనందున ప్రయాణీకులకు చాల ఇబ్బంది కలుగుతున్నది.

పెద్ద గ్రామం కావడంవలన రెండవ బస్సుస్టాప్ అవసరం. కనుక, హటాత్తుగా నిలిపివేసిన బస్సులన్నింటిని ప్రజా సౌకర్యం నిమిత్తం పరం ఆంధ్రప్రదేశ్‌కి సమీపానగల పాత బస్సుస్టాప్‌వద్ద వెంటనే ఆపవలసినదిగా కోరుతున్నాను.

ఈ పాత బస్సుస్టాండు పొడగు గ్రామాలైన వెలుతురుమిల్లి, పెనకమిల్లి తదితర గ్రామాలకు అందుబాటులో వున్నది. ఆ గ్రామాలకు చెందిన ప్రయాణీకులు ఇక్కడికే వచ్చి బస్సులను ఎక్కుతున్నారు.

కవుతరంలోని ఆంధ్రప్రదేశ్‌కి సమీపాన వున్న పాత బస్సుస్టాప్‌వద్ద బస్సులనుతిరిగి అపి ప్రజల వన్నవలను పొందవలెనని, రెండుచోట్ల బస్సులను ఆపవలెనని కోరుతున్నాను.

కాసూరి వెంకటసుబ్బారావు, కవుతరం

ఉయ్యూరులో బస్సు ప్రయాణీకుల అగచాటు

విజయవాడ—బందరు బస్సు రూట్‌లో ముఖ్యమైన కూడలి ఉయ్యూరు. లేంప్రోలు, తోట్లవల్లూరు, పేడూరు, విజయవాడ, మచిలీపట్నం మొదలయిన ప్రదేశాలకు నిత్యం వేలాదిమంది ప్రయాణిస్తుంటారు. కాని బస్‌స్టాండ్ అనేదే లేదు. దీనివలన ప్రయాణీకులు నానా అగచాట్లకు గురవుతున్నారు.

ప్రస్తుతం బస్సులు ఆగే ప్రదేశం వర్షం పడితే బురదమయంగా తయారవుతుంది.

వెంటనే అందరికీ అందుబాటులో వుండే అనువైన ప్రదేశంలో బస్ స్టాండును నిర్మించి, ప్రయాణీకులకు సౌకర్యం కలుగచేయవలెనని కోరుతున్నాను.

శివరావు పన్నె,
ఉయ్యూరు, కృష్ణాజిల్లా

చిలుమూరులో కాల్వమీద వంతెన ఆవశ్యకత

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా చిలుమూరువద్ద కాల్వమీద వంతెన చాలా ముఖ్యం. చుట్టు ప్రక్కల గ్రామాలకు, లంకలనుంచి వచ్చే ప్రజలకు చిలుమూరు కేంద్రం. తెనాలినుంచి చిలుమూరు వచ్చే బస్సులు కూడ ఆ గ్రామం వరకే వచ్చి ఆగుతాయి.

గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర, శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం కాల్వ ఆవలవైపున వున్నది. ఆ దేవాలయం చాలా పురాణ ప్రసిద్ధిచెందినది. పుణ్యస్థలి చుట్టుప్రక్కల గ్రామంవారు, ఇతర ప్రదేశాల నుంచి భక్తులు హెచ్చు సంఖ్యలో వస్తుంటారు.

అక్కడవున్న "బల్లకట్టు" చాలా అసౌకర్యంగా, ప్రమాదకరంగా వున్నది.

ప్రభుత్వంవారు, ఆ శాఖాధికారులు ఆ ప్రదేశాన్ని సందర్శించి, చిలుమూరు చుట్టుప్రక్కల గ్రామాలవారికి కూడలి గ్రామం కనుక అక్కడ కాల్వమీద వంతెనను ఏర్పాటుచేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

హరి శంకరరావు, చిలుమూరు

మద్రాసు సినిమా లేఖ

జయమాలిని అదృష్టం

వాహినీ స్టూడియోలో అరవ ఫ్లోర్‌లో నృత్య దర్శకుడు హీరాలాల్ కనిపించాడు. ఫ్లోర్‌బయట దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు. విజయభట్ ప్రొడక్షన్స్ అధినేత ఎన్. ఎన్. భట్ కూడ్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. "మీ గజాలక్షిట్టయ్య ఎప్పుడొస్తాడు?" అని అడిగాడు ఆదుర్తి.

దాదాపు పూర్తయినట్లే! రీరికార్డింగ్, మిక్సింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని అక్టోబర్‌లో విడుదల చేద్దామనుకుంటున్నాడు అన్నాడు లదుర్తి. ఇంతలో నెల్లూరు నుంచి ఫోన్లు పిలుపురావడంతో ఆయన లోపలకు నడిచాడు. నెల్లూరు జయమాలిని నృత్య చిత్రీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భుజాల నుంచి పాదాలవరకు పూర్తి ఎల్లోకలర్ గౌను, ఆ గౌనుమీద రంగు రంగుల పూసలతో జయమాలిని దేవకన్యలా కనిపించింది. 'గుణవంతుడు' షూటింగ్ హడావుడి అది. షాట్ పూర్తికాగానే నా ప్రక్కనేవున్న సోఫాలో వచ్చి కూర్చుంటూ 'హలో! ఎంతసేపయింది వచ్చి?' అని పలకరించింది నవ్వుతూ! నేను నమస్కారంచెప్పి "తెలుగు దాన్ని యింప్రూవ్ చేస్తున్నట్టున్నారే?" అన్నాను. "అవునండీ" ప్రతిరోజూ ఇంటివద్దగల గంటసేపు ట్యూషన్ చెప్పించుకుంటున్నాను. మరో నెల రోజులలో డైలాగ్స్ కూడా చదివేయగలను" అన్నది జయమాలిని.

చిత్రమాలిక

నిర్మాత పి. కలాచార్య "ఆడదాని అదృష్టం" చిత్రంలో జయమాలినిని తెలుగు తెరకు పరిచయం చేశారు. ఆ సైటిలోకు తగ్గట్టుగానే జయమాలిని అదృష్టం

"గుణవంతుడు" లో జయమాలిని

వరించింది. ఆ తర్వాత "అప్పదమ్మల అసమంథం", "సంసారం", "దుర్యాల దుర్గు" చిత్రాలు ఆమెకు వంచిప

"సంక్షోభ నివారణే ప్రభుత్వ చర్య లక్ష్యం"

ఆత్యయిక పరిస్థితి ప్రకటన అంతర్యంపై ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— లోగడ దేశంలో చెలరేగిన విశృంఖలతా వాతావరణంవల్ల ప్రధానిగా దేశంపట్ల తనకుగల బాధ్యతను నిర్వర్తించాలన్న దృష్టితోనే ఆత్యయిక పరిస్థితిని ప్రకటించవలసి వచ్చిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ ప్రకటించారు. ప్రజాస్వామ్యంపట్ల తనకు మొక్కవోని విశ్వాసం వున్నదనికూడా ఆమె ఘనపడ్డారు.

ఆత్యయిక పరిస్థితికి పూర్వం చెలరేగిన అరాజక పోకడలను దీర్ఘకాలం పాటు సహించడం ప్రమాదకరమన్న భావనతోనే కఠిన చర్యలను గైకొనవలసి వచ్చిందని ప్రధాని వివరించారు.

భారత ప్రజల స్వాతంత్ర్యాన్ని హరించడం జరిగినదంటూ విదేశాలలో జరుగుతున్న దుష్ట ప్రచారాన్ని ప్రధాని గర్హించి ప్రభుత్వం గైకొన్న చర్యల దృష్ట్యా పరిస్థితులలో స్పష్టమైన మెరుగుదల కన్పించిందని ప్రధాని అన్నారు.

రక్షణశాఖకు సంబంధించిన ప్రభుత్వ రంగం సంస్థల ప్రధాన కార్యనిర్వాహణాధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని ఈ విధంగా అన్నారు.

సంస్థల నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియలలో కార్మికులకు మరింత స్థానాన్నివ్వాలని కల్పించాలని ప్రధాని అన్నారు.

మన దేశంపైన, దేశ పరిస్థితిపైన సాగుతున్న దుష్ప్రచారం చెడుక అనేక శక్తులున్నాయని ప్రధాని స్పష్టం చేశారు.

ప్రతిపక్షాలతో ప్రత్యక్ష ప్రతిఘటనకు తలపడకుండా సాధ్యమైనంతవరకు తాను ఆగడం జరిగినది. అయితే పరిస్థితి మరీ ప్రమాద గర్భితం కావడంతో చర్యలను గైకొనవలసివచ్చినదని ప్రధాని వివరించారు.

రక్షణ రంగం సంస్థలలో గరిష్ట స్థాయి ఉత్పత్తి జరగడానికి శ్రమించవలసిందిగా ప్రధాని ఈ సంస్థల కార్యనిర్వాహకాధికారులను ఉద్బోధించారు.

న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

విమానంలో దారుణ హత్య

లండన్, సెప్టెంబరు 3— న్యూయార్క్‌నుంచి మాస్కో వెళుతున్న సోవియెట్ ఏరో ఫ్లోట్ విమానంలో ఒక వ్యక్తిని హత్య చేయడం జరిగినట్లు బ్రిటిష్ పోలీసులు నేడు ప్రకటించారు.

ఈ విమానం హీత్రో విమానాశ్రయంలో దిగడానికి కొద్దినేపు ముందు ఈ హత్య జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఈ విమానం క్రిందకు దిగగానే స్కాట్లండ్‌యార్డు పోలీసులు విమానంలో ప్రవేశించి దర్యాప్తు ప్రారంభించారు.

కార్మికులు, మేనేజిమెంట్స్ సామరస్యం

రాష్ట్ర జనపనార మిల్లుల త్రిపక్ష కమిటీ జోక్యంతో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4—పనుల నిలుపుదలంగాని, సమ్మెలుగాని, ఆందోళనలుగాని, పని మందగింపుగానిజరుగరాదని నిన్న ఇక్కడ జరిగిన జనపనార మిల్లుల త్రిపక్షస్థాయి కమిటి సమావేశంలో అంగీకారం కుదిరింది.

కమిటి సమావేశానికి కార్మిక మంత్రి శ్రీ అంజయ్య అధ్యక్షత వహించారు.

లాకౌట్లు, లే ఆఫ్‌లు, రిట్రెంచ్‌మెంట్, మూసివేయటం కూడా వుండరాదని అంగీకారం కుదిరింది.

రాష్ట్రంలో సుమారు 13 వేల మంది జనపనార మిల్లులలో పని చేస్తున్నారని, మొత్తం ఏడు మిల్లులు కలవని, సంప్రతింపులు త్వరగా జరపడానికి, సెంట్రల్ జూట్ కమిటీ సిఫారసులకు సంబంధించి ఒప్పందం చేసుకొనడానికి, వాటిని అమలుపర్చడంలో ఆలస్యం జరుగరాదని అంగీకారం కుదిరింది.

పనిభారం, వేతన ప్రమాణాల నిర్ధారణకు సంబంధించి కడపటి ఒప్పందం జరిగే వరకు నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ పని భారంపై పరిశీలన జరిపి నాలు నెలలలోగా నివేదిక సమర్పించాలని, ఆ నివేదిక సిఫారసులకు ఉభయపక్షాలు కట్టుబడి వుండాలనికూడా నిర్ణయమైంది.

సెప్టెంబరు తొమ్మిదవ తేదీ లోగా ప్రతి కార్మికునికి వంద రూపాయలు చెల్లించడానికి మేనేజిమెంట్ అంగీకరించింది.

ఈ మొత్తాన్ని సెంట్రల్ జూట్ కమిటి సిఫారసుల అమలువల్ల లాభించే మొత్తం నుంచి మినహాయిస్తారు.

మేనేజిమెంట్స్‌కు, కార్మికులకు మధ్య ఎలాంటి వివాదం వచ్చినా లేబర్ కమిషనర్ పరిష్కారం చేస్తారు. పరిష్కారం నచ్చనివారు ప్రభుత్వానికి అప్పీలుచేసుకోవచ్చు. అయితే ప్రభుత్వం నిర్ణయం తిరుగులేనిది అవుతుంది.

గీత పనివారికి బకాయిలను సత్వరమే చెల్లించవలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్టు మంత్రి ప్రకటించారు.

సస్పెండ్ చేసిన ఉద్యోగుల వేతనం గురించి ఆర్థిక శాఖ వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 4— ఒక ప్రభుత్వ ఉద్యోగిని తాత్కాలికంగా ఉద్యోగం నుంచి తొలగించినా, లేక ఆ ఉద్యోగి సెలవులో వెళ్ళినా అతనికి లభించే వేతనం గురించి ఆర్థిక శాఖ ఒక వివరణ ప్రకటించింది. ఇట్టి నోటీసు ఉద్యోగికి అందజేసిన తేదీని లభించే వేతనం మాత్రమే సస్పెన్షన్‌లో లేదా సెలవులో వుండే రోజులలో అతనికి లభిస్తుంది. ప్రత్యేక వేతనం, పరిహార భత్యం వృత్తి చేయని వారికి లభించే భత్యం ఈ వేతనంలో చేరవని ఆ వివరణలో వున్నది.

పశ్చిమ గోదావరిలో రాబీ కార్యక్రమం : జిల్లా కలెక్టర్ ప్రకటన

ఏలూరు, సెప్టెంబర్ 3— రాబీ పంటకు సాధ్యమైనంత ఎక్కువ భూమిని సాగుబడికింద తెచ్చేందుకుగాను సమయానికి చర్యలు గైకొంటున్నట్టు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ కుమారస్వామిరెడ్డి ప్రకటించారు.

ఈ నెల 15 వ తేదీలోగా నీటిపారుదల అవసరాలకు సంబంధించిన దరఖాస్తులను పబ్లిక్ వర్క్స్ అధికారులకు పంపుకొనాలని కూడా రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ వాగ్దానం

(1 వ పేజి తరువాయి)

శ్రీ డి. చొక్కారావు కేంద్ర మంత్రికి స్వాగతం చెబుతూ రాబీపంట కార్యక్రమాన్ని వివరించారు. అయిదవ పంచవర్ష ప్రణాళికలో నిర్ణయించిన వార్షిక ఆహార ఉత్పత్తి లక్ష్యాన్ని ఆంధ్రప్రదేశ్ అధిగమించిందని ఆయన గుర్తుచేశారు. వాతావరణం అనుకూలంగా వున్నందున ఈ సంవత్సరం ఖరీఫ్ పంట బాగావుండే అవకాశం వుందని శ్రీ చొక్కారావు తెలియజేశారు.

రాబీ పంట తరుణంలో ఆహార ఉత్పత్తి హెచ్చింపుకు అదేవిధమైన అనుకూల పరిస్థితులు కూడా వున్నాయని. అందువల్ల ముందుగానే అందుకు తగిన పథకాలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. రాబీపంటకు 120కోట్ల రూపాయల వరకు ఋణం అవసరం. అవుతుందని అంచనా వేసినట్టు ఆయన తెలియజేశారు. రిజర్వు బ్యాంకునుంచి తగినంతగా పరపతి సౌకర్యాలు పొందడానికి తమ వలుకుపడిని ఉపయోగించాలని కేంద్ర మంత్రిని ఆయన కోరారు.

ఉత్పత్తి శక్తినిబట్టి ఋణ సౌకర్యం

వ్యవసాయదారులకు వారి ఉత్పత్తి శక్తినిబట్టి ఋణాలకు పరిమితి వుండాలని శ్రీ చొక్కారావు సూచించారు.

విద్యారణాధికారులు శిక్షణ సంస్థలు ఏర్పాటులో కేంద్రం సహాయం చేయాలని ఆయన కోరారు. శిక్షణ పొందినవారిని జాగ్రత్తగా ఎన్నికచేసి ఉత్పత్తి జరిగే ప్రాంతాలకు పంపించడంలో తోడ్పడాలని కూడా ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో అధికోత్పత్తి ప్రయత్నాలకు కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, కేంద్రం గనుక ఈ విషయాలను గమనంలోకి తీసుకొని, ప్రత్యేక శ్రద్ధ రాష్ట్రం పట్ల తీసుకొనకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు వృథాకాగలవని శ్రీ చొక్కారావు చెప్పారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం, రాబీ పంట తరుణంలో 10 లక్షల హెక్టార్ల భూమిలో రాబీపంట వేయాలన్న ప్రత్యేక బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది. 10 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం తలపెట్టింది. ఆమొత్తం ప్రాంతంలో నవంబరు-డిసెంబరు నెలలలోనే ముందుగా నాట్లువేసే కార్యక్రమం చేపడతారు. అందువల్ల, లభ్యమవ్యేనీటిని సరిగా ఉపయోగించుకోడానికి వీలుకలుగుతుంది. తద్వారా ఉల్లికోడు తెగులు అరికట్టడానికి వీలు కలుగుతుంది.

వ్యవసాయ శాఖ కమిషనర్ శ్రీ కె.బి. లాల్ వందన సమర్పణ చేశారు.

జ్యోతిషం బూటకం: శాస్త్రజ్ఞుల ఖండన

న్యూయార్క్, సెప్టెంబరు 3— జ్యోతిషంకూడా ఒక శాస్త్రమే నంటూ జ్యోతిష్కులనబడేవారు చేసే వాదాన్ని 186 మంది ప్రముఖ అమెరికన్ శాస్త్రజ్ఞులు ఖండించారు. నక్షత్రాలు రానున్న సంఘటనలను సూచించగలవని. మానవుల జీవితాలను ప్రభావితం చేయగలవని చేసే వాదానికి శాస్త్రీయాధారం లేనిదని వారు పేర్కొన్నారు.

ఈ శాస్త్రజ్ఞులలో 18 మంది నోబెల్ బహుమతి పొందినవారుకూడా వున్నారు. అమెరికాలో జ్యోతిషంపట్ల ప్రజాదరం కొనసాగుతున్నందున ఈ ఖండనను తాము ప్రకటించవలసి వచ్చిందని వారు అన్నారు.

"హ్యూమనిస్ట్" పత్రికలో ఒక ప్రకటనచేస్తూ ఈ శాస్త్రజ్ఞులు ఇంకా ఇలా అన్నారు :

"జ్యోతిషంపట్ల మక్కువవల్ల తర్కవిముఖత, ఛాందసత్వం పెరగడం మాత్రమే జరుగుతుంది. జ్యోతిష్కులనబడే ఛాందసుల మోసపు వాదాన్ని సూటిగా, దృఢంగా సవాల్‌చేయవలసిన సమయం ఆసన్నమైందని మేము భావిస్తున్నాము."

ఈ ప్రకటన మసాయిదాను మొదటగా అమెరికన్ ఖగోళ శాస్త్రజ్ఞుల సంఘం మాజీ అధ్యక్షుడు డార్క్‌డాక్ రచించారు. మంత్ర తంత్రాలలో నమ్మకం కలిగిన ప్రాచీన ఖాటల ప్రపంచ దృక్పథంలో జ్యోతిషం కూడా ఒక భాగమని. భూమికి, నక్షత్రాలకు, గ్రహాలకు మధ్యగల అపార దూరాల విషయం తెలియనందునే ఇట్టి నమ్మకం ప్రాచీనులకు కలిగివుండునని పేర్కొంటూ, "మానవుల జన్మ కాలంలోగల నక్షత్రాలు, గ్రహాలు వారి భవిష్యత్తులను శాసించగలవని భావించడం కేవలం భ్రమ" అని ఆ ప్రకటన తెలియజేస్తున్నది.

"రాజ్యాంగంలోని పరిమితులకు మాత్రమే పార్లమెంటు బద్ధం"

శ్రీమతి గాంధి ఎన్నిక కేసులో శ్రీ డే వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3— రాజ్యాంగపు మౌలిక స్వరూపాన్ని మార్చడం లేక ధ్వంసం చేయడంపై రాజ్యాంగంలోనే ఉన్న పరిమితులు తప్ప, రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంటుకుగల అధికారాలను నియంత్రణ చేయగల అంశం వేరొకటి లేదని, ఈ దృష్ట్యా కోర్టుల తీర్మానాలను రద్దుచేయడానికి, విచారణలో ఉన్న వివాదాలను, భవిష్యత్తులో విచారణకు రావడానికి అవకాశం ఉన్న వివాదాలను కోర్టుల పరిధినుంచి తొలగిస్తూ శాసనాలు చేయడానికి పార్లమెంటుకు అధికారం వున్నదని ప్రధాని ఎన్నికల కేసును విచారిస్తున్న సుప్రీంకోర్టు బెంచి ఎదుట అటార్నీ జనరల్ శ్రీ నీరేన్‌డే వివరించారు.

రాజ్యాంగపు 39వ సవరణ అంతర్యం ఇదేనని, ఈ విధంగా రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంటుకుగల హక్కును శంకర ప్రసాద్ కేసులోను, కేశవానంద భారతి కేసులోను సుప్రీంకోర్టు సమర్థించిందనికూడా శ్రీ డే పేర్కొన్నారు.

కొన్ని అంశాలను కోర్టుల పరిశీలనా పరిధినుంచి తప్పిస్తూను, కోర్టుల నిర్ణయాలను రద్దుచేస్తూను అమెరికాలోని రాష్ట్ర శాసనసభలు అనేక శాసనాలను చేశాయని ఆయన వివరించారు. రాజ్యాంగ సవరణాధికారంగల సంస్థ ఏ అంశాన్నయినా తొమ్మిదవ షెడ్యూలులో చేర్చడం ద్వారా కోర్టుల పర్యవేక్షణకు స్వస్తి చెప్పడం జరిగితే, ఆ చర్యకు తిరుగు ఉండదంటూ కేశవానందభారతి కేసులో జస్టిస్ ఖన్నా ఇచ్చిన తీర్పులోని అంశాలను శ్రీ డే ఈ సందర్భంలో ఉటంకించారు.

అయితే జస్టిస్ ఖన్నా తీర్పు సారాంశం అది కాదని న్యాయమూర్తులు పేర్కొనగా రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌ను సవరించడానికైనా పార్లమెంటుకు అధికారం ఉన్నదని జస్టిస్ ఖన్నా తన తీర్పులో పేర్కొన్నారని మాత్రమే తాను అన్నానని శ్రీ డే అన్నాడు.

రాజ్యాంగపు మౌలిక లక్ష్యాలను పరిహరించని మేరకు మాత్రమే పార్లమెంటు శాసనాలు చేయవచ్చని జస్టిస్ ఖన్నా పేర్కొన్నారని జస్టిస్ మాథ్యూ అన్నారు. ఆ తరువాత రాజ్యాంగం సవరణల రకాలను శ్రీ డే వివరించారు.

చట్టం దృష్టిలో అందరినీ సమానంగా పరిగణించడం అన్న అంశంపై న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నలకు శ్రీ డే ఆ తరువాత జవాబిచ్చారు.

లారీ ప్రమాదంలో ఐదుగురి దుర్మరణం

చిత్తూరు జిల్లా గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4— చిత్తూరు జిల్లా చంద్రగిరి పట్టణం కొత్తపేటలో నేటి తెల్లవారుఝామున ఒక లారీ గుడిసెపై పోవడంతో అయిదుగురు చనిపోయారు. వారిలో ఆరునెలల పిల్లవాడు కూడా వున్నాడు.

కళ్యాణిడామ్ నుంచి ఇటీవల్లికి వెడుతున్న లారీ కొత్తపేటలోని పోదిరెడ్డి అనే వ్యక్తిని ఢీకొనడంవల్ల అతను చనిపోయాడని, ఢీకొన్న తరువాత గుడిసె మీదుగా పోవడంతో ముగ్గురు స్త్రీలు, ఆరు నెలల పిల్లవాడు నిద్రిస్తూ వుండగానే చనిపోయారని తెలుస్తున్నది.

పిచ్చికుక్క కాటువల్ల మద్రాసు నగరంలో 85 మంది మరణం

మద్రాసు, సెప్టెంబరు 2—గత జూన్ నెలతో అంతమైన 18 నెలలలో పిచ్చికుక్కలు కరవడంవల్ల మద్రాసు నగరంలో 85 మంది చనిపోయినట్లు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ నిన్న విలేకరులకు తెలియజేశాడు.

ప్రివెంటివ్ మందు తీసుకోనందువల్ల 72 మంది, 13 మంది పాక్షికంగా తీసుకోవడంవల్ల చనిపోయినట్టు పరిశీలనలో వెల్లడైందని డాక్టర్ అన్నామలై తెలియజేశాడు.

1974 లో 3147 మందిని పిచ్చికుక్కలు కరచినట్లు ఆస్పత్రికి రిపోర్టు వచ్చిందని, కాని, వారు 31470 ఇంజక్షన్లు తీసుకోవలసి వుండగా 24,036 ఇంజక్షన్లు తీసుకున్నారని ఆయన తెలియజేశాడు.

బీహార్ వరదబాధితులకు బళ్ళారి మునిసిపాలిటీ విరాళం

బళ్ళారి, సెప్టెంబర్ 4— బళ్ళారి మునిసిపాలిటీ బీహార్ వరద బాధితులకు సహాయంగా పది టన్నుల బియ్యాన్ని, 80 వేల రూపాయల విలువగల వస్త్రాలను వంపడానికి నిశ్చయించినట్టు కౌన్సిల్ ప్రెసిడెంట్ శ్రీ భాస్కర నాయుడు నిన్నఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వంచే ఋణాల సేకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 3— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 21.75 కోట్ల రూపాయల ఋణాలు ప్రజలనుంచి సేకరించదలచినట్లు ప్రకటించింది. వీటికి ఆరు శాతం వడ్డీ ఇస్తారు. పదేళ్ళ తర్వాత తిరిగి చెల్లిస్తారు.

ఋణాల సేకరణ ఈనెల 15 నుంచి మొదలవుతుంది. 19వ తేదీవరకు ఋణాలను నగదు రూపంలోగాని, చెక్కుల రూపంలోగాని స్వీకరిస్తారు. ఈ ఋణాలను 1975-76 వార్షిక ప్రణాళికలోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ఉపయోగిస్తుంది.

బంగ్లాదేశ్‌తో సఖ్యత, సహకారం కొనసాగింపు

ప్రెసిడెంట్ ముస్తాక్ అహ్మద్‌కు పంపిన లేఖలో శ్రీమతి ఇందిరా గాంధి పునరుద్ఘాటన

ఢాకా, సెప్టెంబరు 4— భారత హైకమిషనర్ శ్రీ సమర్ సేన్ నిన్న బంగ్లాదేశ్ అధ్యక్షుడు ముస్తాక్ అహమ్మద్‌ను కలుసుకొని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సందేశాన్ని అందజేశారు.

సమానత్వం, పరస్పర ప్రయోజనం, పరస్పర గౌరవం ప్రాతిపదికపై వివిధ రంగాలలో బంగ్లాదేశ్‌తో సహకారం కొనసాగాలన్నదే భారతదేశ అభిమతమని శ్రీమతి ఇందిరా గాంధి ఆ సందేశంలో పునరుద్ఘాటించినట్టు అధికార ప్రకటన పేర్కొంటున్నది.

ముస్తాక్ అహమ్మద్ లేఖకు సమాధానమిస్తూ, సత్సంబంధాలు పెంపొందించడానికి, ఉపఖండంలో సుస్థిర శాంతికి యత్నాలను భారత దేశం కొనసాగించగలదని ప్రధాని తెలియజేశారు.

చైనారో సంబంధాలకు బంగ్లాదేశ్ ఆకాంక్ష

చైనారో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోవాలని బంగ్లాదేశ్ ఆకాంక్షిస్తున్నట్టుగా ముస్తాక్ అహమ్మద్ చైనా ప్రధాని చౌ ఎన్-లైకి పంపిన లేఖలో తెలియజేశారని నవచైనా వార్తా సంస్థ తెలుపుతున్నది. తమ ప్రభుత్వాన్ని చైనా గుర్తించినందుకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

సంపన్న దేశాలకు విజ్ఞప్తి

"దుర్భరదారిద్ర్యం, దుర్దశలనుంచి" 100 కోట్ల మంది ప్రపంచ ప్రజలను ఇతోధికంగా సహాయంచేయాలని అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ బ్యాంకు సమావేశంలో ప్రసంగిస్తూ, బంగ్లాదేశ్ ఆర్థిక మంత్రి ఎ. ఆర్. పబ్లిక్ విజ్ఞప్తిచేశారు.

మరి రెండు దేశాల గుర్తింపు

భూటాన్, థాయ్‌లాండ్‌లు బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వాన్ని గుర్తించాయి.

ఈ సంవత్సరం ఇతోధికంగా దియ్యం సరఫరాచేయగలమని థాయ్‌లాండ్ తెలియజేసింది.

గోధుమ, ధాన్యం విత్తనాల ధరల తగ్గింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3— నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ధాన్యం, గోధుమ విత్తనాల ధరలను 10 శాతం తగ్గించింది. ఈ తగ్గింపు ధరలు వెంటనే అమలులోనికి వస్తాయి.

గోధుమ విత్తనాల ధరలు క్వింటాల్‌కు 30 రూపాయలు తగ్గినట్టు పి. ఐ. బి. ప్రకటనవల్ల తెలుస్తున్నది. అలాగే ధాన్యం విత్తనాల ధరలు 25 రూపాయలు తగ్గాయి.

గతంలో వాటి ధర క్వింటాల్‌కు 265 రూపాయలు కాగా ప్రస్తుతం ధర 240 రూపాయలు.

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ఇచ్చే విత్తనాల నాణ్యత తక్కువగా వున్నట్టు తేలితే ధరను హామీ చేస్తారు.

ఇండియాలో బంగారం ధరలో నిలకడ పరిస్థితి

బొంబాయి, సెప్టెంబరు 3— బంగారం ధరకు అంతర్జాతీయ మార్కెట్‌లో ఏర్పడిన మాంద్యం ప్రభావం ఇండియాపై కన్పించడంలేదు. పైగా బంగారంధర గత వారాంతం స్థాయిలోనే కొనసాగుతున్నది. స్టాండర్డ్ బంగారం పదిగ్రాముల వెల 539 రూపాయలు.

'పశ్చిమాసియా సంక్షోభానికి పరిష్కారసాధనలో వైఫల్యం'

సినాయ్ ఒప్పందంపై రష్యన్ పత్రిక విమర్శ

మాస్కో, సెప్టెంబర్ 4— ప్రమాదభరితమైన పశ్చిమ ఆసియా పరిస్థితిని మెరుగుపరచడంలో సినాయ్ ఒప్పందం విఫలమైందని సోవియెట్ రాష్ట్రపతి వార పత్రిక న్యూటైమ్స్ విమర్శించింది. దాని వల్ల అక్కడి సంక్షోభం మరింతగా విషమించగలదని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

దీనికి భిన్నంగా వర్ణించడమంటే వాస్తవ పరిస్థితిని గుర్తించడానికి నిరాకరించడమేనని ఆ పత్రిక పేర్కొన్నది.

"పశ్చిమాసియా సమస్యలోని ప్రధానాంశాలను వదలివేసిన ఈ ఒప్పందం సంక్షోభంలోని ప్రమాదాన్ని తొలగించలేదు. అంతేకాక సంక్షోభాన్ని మరింత విషమింపచేస్తుంది"

ఉభయ దేశాల ప్రయోజనాలను సమానంగా కాపాడినట్టు చెబుతున్న ఈ ఒప్పందంలో సమానత్వమేలేదు. ఈజిప్టుకు చెందిన సినాయ్ ద్వీపకల్పంలో అధిక భాగం ఇజ్రాయెల్ బలాల ఆధీనంలోనే వుంటుంది అని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

వచ్చే గురువారంనాడు జెనీవాలో ఈ ఒప్పందంపై సంతకాల కార్యక్రమానికి రష్యా హాజరుకాబోదని క్రెమ్లిన్ నుంచి వాలస్తీనా గెరిల్లాల నాయకుడు యాసర్ అరాఫత్‌కు వార్తమానం వచ్చినట్టు తెలుస్తున్నది.

ఒప్పందంపై సిరియా ఖండన

ఇజ్రాయెల్‌తో ఇంతవరకు జరిగిన యుద్ధాలలో ఈజిప్టు ముఖ్య భాగస్వామి అయిన సిరియా నిన్న సినాయ్ ఒప్పందాన్ని ఖండిస్తూ, అరబ్ ప్రజల పోరాటానికి వెన్నుపోటుగా వర్ణించింది

కాలేజీ టీచర్లకు యు. జి. సి. స్కేళ్ల అమలుకై విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4— ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన కాలేజీ టీచర్ల సంఘాలకు చెందిన ప్రతినిధులు విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావును కలుసుకొని సమర్పించిన యు. జి. సి. స్కేళ్ళను తమకు వర్తింపచేసే సమస్యపై సత్వర నిర్ణయం తీసుకొనవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

తిరువేంద్రంలోని గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీలో పరిశోధన, సలహా కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నారు

"దేశాన్ని కార్యోన్ముఖం చేయడమే ఆత్యయిక స్థితి ప్రకటన లక్ష్యం"

రేపల్లె తాలూకా కాంగ్రెస్ కార్యకర్తల సభలో కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 3— రెండు స్వర వత్తాల్లో క్రింద రూపొందించిన రాజ్యాంగంలో పరిస్థితులు మారినవి. తత్ఫలితంగా దేశ శాసనాల పరిస్థితులు మార్పు చెందాయి. కనుకనే రాజ్యాంగంలో పలు మార్పులు తీసుకురావడం జరిగింది. ఇది సమాజ రక్షణకు ఉద్దేశించిన ప్రగతిశీల చర్య అని కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య రేపల్లెలో ఉద్ఘాటించారు.

నేటి సాయంత్రం రేపల్లెలో పద్మావతి పిక్చర్ ప్యాలస్‌లో తాలూకా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

దార్శనికుడు, కార్యదక్షుడు, ప్రతిపక్ష నాయకులు అసమాన్య ధోరణుల మూలంగా ఏర్పడిన కల్లోల పరిస్థితులనుంచి దేశాన్ని రక్షించడానికి, క్రమబద్ధమైన ధోరణిలో, సమసమాజ స్థాపనకు త్రోవతీసే పరిస్థితులు కల్పించడానికి, ఆత్యయిక స్థితి ప్రకటించడం జరిగిందని శ్రీ రఘురామయ్య ఉద్ఘాటించారు.

ప్రజల ప్రాథమిక హక్కులను మార్చవలసిన అవసరం ఎంతైనా వుందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సమావేశానికి డి. సి. సి. ప్రెసిడెంటు శ్రీ అన్నెపు చింతయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కె. వీరాంజనేయులు స్వాగతపత్రం సమర్పించారు.

అనేక సంస్థలు మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించాయి.

సర్వశ్రీ యడ్లపాటి వెంకట్రావు, నన్నపనేని వెంకట్రావు, పుల్లెల దశరథరామయ్య, మైనేని లక్ష్మీనారాయణ, సుబ్బారావయ్య, అల్లంపెట్టి విశ్వేశ్వరరావు, డాక్టరు మైనేని పిలారామయ్య, మైనేని రాజగోపాలరావు సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ చూచాల వెంకట్రామయ్య వందన సమర్పణ చేశారు.

బార్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగం

అంతకుముందు శ్రీ రఘురామయ్య రేపల్లె బార్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితి ఆత్యయిక స్థితి రూపంలో అమలుపరచడం జరిగిందని ప్రధాని, రాష్ట్రపతివంటి ఉన్నతులను చుట్టుకనచేసి కోర్టులను చెయ్యడమన దాని నివారించడానికి రాజ్యాంగాన్ని సవరించామని ఆయన ఉద్ఘాటించారు.

కనగాల

శ్రీ రఘురామయ్య కనగాల గ్రామంలో చేనేత పరిశ్రమ సహకార సంఘంలో ప్రసంగిస్తూ, కొన్ని రాష్ట్రాలలో చేనేత నిధులు ఇతర పనులకు ఉపయోగించారని, అవి తిరిగి చేనేత పరిశ్రమకు చేర్చడానికి ఉత్తర్వు లిచ్చామని ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ తనకు చెప్పినట్టు తెలిపారు.

భట్టిప్రోలు

భట్టిప్రోలు టి. ఎం. రావు హైస్కూలులో ఆయన ప్రసంగిస్తూ పారిజ్ఞ్యం ఆవశ్యకతను వివరించారు.

పెనుమాక, వారుమూరు, ఇనుకపల్లిలో గ్రామాలలోకూడా ఆయన పర్యటించారు. ఇనుకపల్లిలో బస్ ప్యాక్టరీకి శ్రీ రఘురామయ్య ప్రారంభోత్సవం చేశారు.

కారుమూరులో శ్రీ ఎమ్. కోటేశ్వరరావు అధ్వర్యంలో విందు జరిగింది.

తర్వాత శ్రీ రఘురామయ్య హైదరాబాద్ బయలుదేరి వెళ్ళారు.

రాజ్యాంగం సవరణ ఆవశ్యకత

హైదరాబాద్‌లో శ్రీ కొత్త రఘురామయ్య ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4— మారుతున్న సామాజిక పరిస్థితికి అనుగుణంగా రాజ్యాంగంలో కూడా మార్పులు తీసుకురావాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడిక్కడ సూచించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం సభ్యులను ఉద్దేశించి ఆయన "ఆత్యయిక స్థితి జాతీయ తీవ్ర సంక్షోభ సమయం" అనే అంశంపై ఉపన్యసిస్తూ, రాజ్యాంగం కూడ మానవ నిర్మితమైనదేనని, అదేమీ మార్పుకు అతీతమైనదికాదని అన్నారు.

రాజ్యాంగంలో తగిన మార్పులు, చేర్పులు చేయవలసివచ్చినప్పుడు రాజ్యాంగ నిర్మాతలు కొన్ని నిర్ణయాలు సూచించారని, ఆ నిర్ణయాలు సమసరించి మార్పులు తీసుకురావడం సమంజసమైన, సహేతుకమైన విధానమేనని అన్నారు.

సామాజిక పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించకపోతే, రాజ్యాంగం పట్ల గౌరవం లేకుండా సమాజం మారుతూ వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఎమర్జెన్సీ విషయం ఆయన ప్రస్తావించి, ఎమర్జెన్సీ ప్రాథమికమైనదే అయినా, పొరపాటు కొన్ని అంశాలు, పరిమితులు విధించడం రాజ్యాంగ సమ్మతమేనని అన్నారు.

"రాజ్యాంగాన్ని సామాజిక అవసరాలకు అనుగుణంగా సవరించకపోతే, సామాజిక పరిణామాన్ని సమం ఏ విధంగా క్రమబద్ధం చేయగలం? ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఎలా సమాజాన్ని నడిపిస్తగలం." అని ఆయన ప్రశ్నించారు.

ప్రతిపక్షాలుహూహా కొంత విగ్రహంతో వ్యవహరించగలమని భావించడం జరిగిందని, ఇపుడు అందుకు భిన్నమైన పరిస్థితులవి తినదని, అందుచేత రాజ్యాంగం సవరణ ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు.

"నిత్యావసర వస్తువుల ధరలు నిరయించాలి"

ప్రభుత్వానికి నగర కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4

కాలికట్ యూనివర్సిటీ విద్యార్థిని ఆత్మహత్య

కోజికోడ్, సెప్టెంబరు 4— కాలికట్ యూనివర్సిటి జంతుశాస్త్రంలో రిసర్చి అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీమతి కె. సరోజిని పాలలో పొటాషియం సైనైడ్ కలుపుకుని త్రాగి మరణించినట్టు తెలుస్తున్నది.

శ్రీమతి సరోజిని వయస్సు 29 సంవత్సరాలు.

ఆమె మొన్న ఉదయం డిపార్ట్‌మెంట్ ప్రయోగశాలకు వెళ్ళినట్టు, ఆరోగ్యం బాగాలేదని అధ్యాపకులకు చెప్పినట్టు, అనంతరం ఆమె గదిలో దనిపోయి వున్నట్టు తెలుస్తున్నది.

త్రాగగా మిగిలిన పాలలో తీసుకొన్నట్టుచెప్పబడుతున్న విషం కొంతమిగిలి వుంది.

ఆమెది తమిళనాడులోని కడలూరు. ఎమ్.హెచ్.డి.కోసం కడచిన మూడు సంవత్సరాలనుంచి రిసర్చ్ చేస్తున్నది.

అదు సంవత్సరాలక్రితం అన్నామలై యూనివర్సిటీలో అధ్యాపకుడుగా పని చేస్తున్న విజయరాఘవన్ అనే మలయాళీని వివాహం చేసుకొన్నది. అనంతరం విజయరాఘవన్‌కు కాలికట్‌లో మత్స్యశాఖలో ఉద్యోగం దొరకడంతో దంపతులు ఇరువురు కాలికట్‌లో స్థిరపడ్డారు.

కారణాలు తెలియవుకాని సంవత్సరం క్రితం వారు వేరుపడిపోయారు. అప్పటినుంచి శ్రీమతి సరోజిని చాలా విచారంగా వుండేది.

శ్రీమతి సరోజిని మృతికి సంతాప సూచకంగా నిన్న యూనివర్సిటీని మూసివేశారు.

బంగ్లాదేశ్‌కు రుమేనియా, బల్గేరియాల గుర్తింపు

ధాకా, సెప్టెంబర్ 4 — రుమేనియా, బల్గేరియాలు బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వాన్ని గుర్తించాయి.

"కృషి ఇంజన్స్" నిర్వహణకు కార్మికుల సంసిద్ధత

మూతపడిన పరిశ్రమలపై రాష్ట్ర మంత్రుల కమిటీ సంప్రతింపులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4—రాష్ట్రంలో మూతపడిన మిల్లుల సమస్యలను, వాటిని సక్రమంగా నడిపించడానికి గైకొనతగు చర్యలను గురించి మంత్రులతో కూడిన కమిటీ నిన్న ఇక్కడ సమావేశమై చర్చలు జరిపింది.

సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీబద్దిరెడ్డి అధ్యక్షత వహించగా, చేనేత పరిశ్రమమంత్రి శ్రీ కె. వి. కేశవులు, కార్మిక మంత్రి శ్రీ అంజయ్య, ఆయా మంత్రిత్వశాఖల అధికారులు హాజరయ్యారు.

పరిశ్రమల మంత్రి, కార్మిక మంత్రితో కమిటీ ఏర్పడింది.

నేషనల్ టుబాకో కంపెనీ వ్యవహారాలను పరిశీలించి నెల రోజులలోగా నివేదిక సమర్పించేందుకు అధికారులతో కూడిన ఉపసంఘాన్ని నియమించడానికి నిర్ణయం జరిగిందని శ్రీ అంజయ్య నేడిక్కడ ప్రకటించారు.

నేషనల్ టుబాకో కంపెనీకి బిక్కవోలు, రాజమండ్రి, విజయవాడలలో మూడు డిపోలు వున్నాయి. వాటిలో 2500 మంది పనిచేస్తున్నారు. ఆర్థిక దుస్థితివల్ల ఆ డిపోలను మూసివేశారు.

అంతెౌండోని కరీంనగరం సహకార నూలుమిల్లు ప్రభుత్వంలోని ఏదో ఒక శాఖ అధీనంలో వుండాలని, చైర్మన్‌గా, మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతగల ఆఫీసర్‌ను నియమించాలని కమిటీ నిశ్చయించినది.

నగరంలో లైసెన్సు రద్దుగావించబడిన రాయల్ లేబరేటరీస్ విషయంలో లైసెన్సులు పునరుద్ధరించబడినవని, త్వరలో తిరిగి లేబరేటరీ పునఃప్రారంభం కాగలదని కమిటీని తెలియచెప్పింది.

ఇదివరకు పని చేసినవారినందరిని తీసుకొనడం జరుగుతుందని మంత్రి అన్నారు.

అక్టోబరు రెండవతేదీనుంచి నగరంలో జె. బి. మంగారామ్ బిస్కట్ కంపెనీ పనిచేసితీరాలని కార్మికమంత్రి సూచించారు.

ఫ్యాక్టరీకి మేనేజింగ్ డైరెక్టరుగా ఐ. ఎ. ఎస్. అధికారిని ప్రభుత్వం నియమించినట్టయితే కార్మికులే మూడు లక్షల రూపాయలు పెట్టుబడిపెట్టి మేనేజిమెంటును స్వాధీనం చేసుకోనగలరని కృషి ఇంజన్స్ కార్మిక సంఘం నాయకుడు శ్రీ బాలరాజ్ కమిటీకి తెలియజేశారు.

చిత్తూరులోని న్యూట్రెన్ ఫ్యాక్టరీకి కంట్రోలు పందదారను సప్లయి చేసే విషయమై కేంద్రంలో చర్చలు జరపవలసిందని పరిశ్రమల శాఖ కార్యదర్శి డైరెక్టరును, రెండు సంవత్సరాల క్రితం మూసివేయబడిన నిజాం షుగరు ఫ్యాక్టరీ విధాగం నీఫా స్వీట్స్ ఫ్యాక్టరీ విషయమై నివేదిక సమర్పించవలసిందని పరిశ్రమల శాఖ డైరెక్టరును కమిటీ అదేశించింది.

వచ్చే నెల 29 నుంచి సప్లిమెంటరీ ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 4— సప్లిమెంటరీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు అక్టోబరు 29 నుంచి జరుగుతాయి. ఈ పరీక్షలకు కూర్చునే అభ్యర్థుల హాల్ టిక్కెట్లు ఇంతకుముందు వారు చదివిన కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు పంపిస్తారు. ప్రయివేట్ అభ్యర్థుల హాల్ టిక్కెట్లు వారు మే లో యీ పరీక్షలకు కూర్చున్న కళాశాలకు పంపిస్తున్నారు.

ఆకాశవాణి

శనివారం, సెప్టెంబరు 6

విజయవాడ

ఉ॥ 8-25 పాంచెల్లి: "గులాబితోట" సంగీత నాటిక రచన: బి.వి. నరసింహారావు. మ॥ 11-45 చిత్రతరంగిణి. 2-10 ఎ. జయలక్ష్మి: వీణ. సా॥ 6-30 యువవాణి: కె. విశ్వంతరావుగారి స్వీయకవిత 8-00 రసమాధురి. 8-05 లలితసంగీతం: కె. ఎస్. వీరరాఘవన్. 8-15 నారస. 8-30 లలితసంగీం కె. ఎస్. వీరరాఘవన్. 9-15 నాటిక.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-45 సంగీతసుధ. 8-20 ఈదర నాగరాజు: గాత్రం. మ॥ 12-00 ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులకు 1-30 ఈదర నాగరాజు: గాత్రం. 2-10 లలిత సంగీతం: రామలక్ష్మి, చిత్తరంజన్, వెంకటగోపాలం, కారద. 2-30 బాలానందం 'పిచ్చివుల్లయ్య' నాటిక. సా॥ 5-30 సెకండరీ పాఠశాలోపాధ్యాయులకు: 'విద్యార్థి వేతనాలు': టి. ఎస్. మూర్తి పరిచయం. 6-30 'దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యక్రమాలు' కె. పురుషోత్తమ నాయుడు ప్రసంగం. 'గిరిజనులు—ఆచార వ్యవహారాలు' డి. మోహనరావు: ప్రసంగం. 8-30 వేలుముద్రలు: నేరపరిశోధన శ్రీ సి.వి. జె పాల్‌తో ఇంటర్వ్యూ. 9-15 "నల్లచక్కెర" నాటిక రచన: పి.వి.ఆర్. శివకుమార్.

హైదరాబాద్—బి

రా॥ 8-05 రాగవైవిధ్య. 8-25 సుగంధ సంగీత్. 9-00 అఫజల్ హుస్సేన్, అబ్దుల్ హమీద్: గాత్రయుగళం.

యువవాణి

ఉ॥ 7-05 లలితసంగీతం, 7-20వాతావరణ కాలుష్యం శ్రీ టి.వి.ఆర్. సూర్యనారాయణ: ప్రసంగం, 7-05 నాటిక (తెలుగు)

విశాఖపట్టణం

మ॥ 1-30 మండా వనజ: గాత్రం. సా॥ 8-00 చిత్రాంబరి.

కడప

ఉ॥ 7-45 సంగీతామృతం మదుకె మణిఅయ్యర్: గాత్రం. సా॥ 7-15 పాడిపంటలు: రైతులకు సూచనలు. జానపద గేయం. "అరటితోటల పెంపకంలో నేను చేసిన కొన్ని సాంద్ర వ్యవసాయ పద్ధతులు" రాజంపేట తాలూకా (కడప జిల్లా) గాలంబారివల్లి గ్రామ వాస్తవ్యుడు వెంకటరెడ్డితో పరిచయం.

మద్రాస్ — బి

సా॥ 9-30 రసమయి "సంస్కృత సాహిత్యంలో శాస్త్రీయ పరిశోధనల ప్రసక్తి" వి. శ్రీనివాసశర్మ: ప్రసంగం.



హైదరాబాద్‌లో ఇందిరా నేషనల్‌పార్క్‌కు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహమ్మద్ శంకుస్థాపన చేసినప్పటిఫొటో. గవర్నర్ శ్రీ ఓబులరెడ్డిని, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును ఫొటోలోచూడవచ్చు

వరద దెబ్బతిన్న పాట్నా నగరంలో కలరా వ్యాప్తి

పాట్నా, సెప్టెంబరు 4— బీహార్ రాష్ట్రం రాజధాని పాట్నాలో ఇంతవరకు కలరావల్ల ఇద్దరు మరణించారని, రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు శ్రీ ఎస్. పి. టూ నిన్న ఇక్కడ ప్రకటించారు.

నిన్న ఉదయం వరకు పాట్నా మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ఈ వ్యాధిపోకిన కారణంగా చేరారని, వారిలో ఒకరు చనిపోయినట్టు ఆయన వివరించారు.

మరికొన్ని ప్రాంతాల నుంచి కూడా ఈ వ్యాధికి సంబంధించిన వివరాలు అందుతున్నాయని, అయితే వ్యాధి విస్తరణ అదుపులో వున్నదని శ్రీ టూ తెలియజేశారు.

బహదూర్‌పూర్, అర్. బ్లాక్, కాజిపూర్, పేర్మోహిని, సిర్రేయన్ తాండ్, మహబోరి, ముస్వాలేపూర్ ప్రాంతాలలో కలరా కేసులు వున్నట్టు తెలిసినవని వైద్యశాఖ డైరెక్టర్ వివరించారు.

మొన్న మధ్యాహ్నంవరకు ఎక్షమందికి నిరోధక ఇంజక్షన్లు ఇచ్చినట్టు ఆయన తెలియజేశారు.

8097 విలేచనాల కేసులను, ఇతర వ్యాధులు సోకిన వారిని మొత్తం 17 వేల 800 మందికి చికిత్స నిన్నటివరకు జరిగిందని శ్రీ టూ అన్నారు.

పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నున్నం, గమాక్సిన్, పినాయిల్ ద్రవ్యం దుకు ప్రక్కలలో పంపించినట్టు ఆయన ప్రకటించారు.

రక్షణమే 250 టన్నుల బ్లీచింగ్ పౌడరు విమానాలద్వారా సప్లయి చేయవలసిందని బీహారు ప్రభుత్వం రాష్ట్రాన్ని కోరినట్టు కూడా వైద్యశాఖ డైరెక్టరు తెలియజేశారు.

బియ్యం ప్రొక్యూర్మెంట్ ఉత్తర్వు నిలుపుదల

ఆహార ధాన్యాలు స్వేచ్ఛగా రవాణా కావడానికి వీలుగా పాట్నా జిల్లాలో బియ్యం ప్రొక్యూర్మెంట్ ఉత్తర్వు అమలును ప్రభుత్వం ఉపసంహరించింది.

రైల్వేల ఉదార వైఖరి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4— బీహార్ వరద బాధితుల సహాయార్థం ఏంపే ఎలాంటి బహుమతులనైనా ఛార్జీలు లేకుండా ఉచితంగా రవాణా చేసేందుకు రైల్వేలు నిశ్చయించాయి.

"వరద బాధితులకు సహాయం" అని వ్రాసిన ఎలాంటి పార్సిల్ అయినా దేశంలో ఎక్కడ నుంచి అయినా తీసుకొని ఏంపిణీకోసం ఏర్పడిన కౌన్సిల్‌కు అందజేయడం జరుగుతుందని సెంట్రల్ సిటిజన్స్ కౌన్సిల్ తెలియజేసింది.

రాష్ట్రపతి భవన్‌లో గల కౌన్సిల్ కార్యాలయం కూడా ఈ విషయమై ఇండియన్ ఎయిర్‌లైన్స్‌తో సంప్రతించుచున్నది.

ఉన్నతాధికార నిపుణుల కమిటీ నియామకం

పాట్నా, సెప్టెంబరు 4— పాట్నా నగరాన్ని ముంచెత్తిన వరదలకు కనీవినీ ఎరుగని రీతిలో దెబ్బతీసిన వరదలకు కారణమేమిటో కనుగొనడానికి, అందుకు బాధ్యత ఎవరిదో నిర్ణయించడానికి బీహార్ ప్రభుత్వం ఉన్నతాధికారులుగల ముగ్గురు సాంకేతిక నిపుణులతో కమిటీని నియమించింది.

కాంగ్రెస్ వాదులకు పి. సి. సి. ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

ధూముల రిటరన్స్ త్వరగా పంపాలని కోరుతూ

హైదరాబాద్, సెప్టెంబరు 4— తాము, తాము కుటుంబ సభ్యులు పొందివున్న ధూములకు సంబంధించిన రిటరన్సును పంపవలసిందిగా ఏ. సి. సి. రాష్ట్రంలోని కాంగ్రెసు వాదులకువిజ్ఞప్తి చేసింది.

పార్టీ సభ్యులకు పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి లేఖ వ్రాస్తూ, రిటరన్స్ బాకీలు ఎ. ఐ. సి. సి. అధ్యక్షునికి ఈనెల పదవతేదీలోగా చేరాలని తెలిపారు.

ఐచ్ఛికంగా రక్తదానం చేసే దాతలు

పెక్కుమందిని సంతరించే కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4— ఐచ్ఛికంగా రక్తదానంచేసే పెక్కుమంది దాతలను సంతరించే ఉద్యమాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ తాలూకు మహిళల ఆస్పత్రి సంక్షేమ సంఘం ప్రారంభించింది.

రెడ్‌క్రాస్ హాస్పిటల్ సంక్షేమ సంఘం మహిళలు కొన్ని సంవత్సరాలుగా జంటనగరాలలోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రులను సందర్శించి, వాటిలో రోగులకు కావలసినంత రక్తం లేదని కనిపెట్టారు.

ఆస్పత్రులలో రక్తం తక్కువగా వుండటంవల్ల ఈ రోజులలో చాలా అందోళన కలిగిస్తున్నదని ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టరు చెప్పారు. రెడ్‌క్రాస్ హాస్పిటల్ సంక్షేమ విభాగం మహిళా వలంటీర్లు గత పంచివని ప్రారంభించినందుకు ఆమె హర్షం ప్రకటించి బ్లడ్ బ్యాంకుకి రక్తం సప్లయి చేయడానికి వారు చేసే కృషిలో అవసరం అయ్యే సహాయాన్ని అందజేస్తానన్నారు.

వారంతటవారు రక్తం విరాళంగా యిచ్చే దాతలను సంతరించే కృషిలో హృదయపూర్వకంగా సహకరించవలసిందిగా సామదూతిపరులయిన ప్రజలకు, ముఖ్యంగా కళాశాలలు, సంస్థలవంటి వాటికి రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రశాఖ చెయిర్మన్ దాక్టరు శ్రీమతి శకుంతలా టబుల్‌రెడ్డి విజ్ఞప్తిచేశారు.

రోడ్డుప్రమాదంలో బాలిక మృతి

సూర్యాపేట సమీప గ్రామంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, సెప్టెంబరు 4— హైదరాబాద్‌నుంచి నూజివీడు వెడుతున్న ఆర్. టి. సి. బస్ మొన్న ఇక్కడకు ఐదుమైళ్ళ దూరంలోని చివమల గ్రామంవద్ద ఐదుగురు మహిళలను డీకొన్నది.

గాయపడినవారిని సూర్యాపేట ఆసుపత్రిలో చేర్చగా, సౌభాగ్యమ్మ అనే బాలిక చనిపోయింది. మిగిలినవారు కోలుకుంటున్నారు.

సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీరాములు. ఇన్‌స్పెక్టరు శ్రీ నారాయణరావు నాయకత్వాన డి. ఎస్. పి. శ్రీ తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాలుగవతరగతి ఉద్యోగులు డ్రైవర హౌసింగ్ కమిటీకి 50 ఎకరాల స్థలం

హైదరాబాద్, సెప్టెంబరు 4— నివాస గృహాలు నిర్మించుకొనడానికి ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగులు, డ్రైవర్ల హౌసింగ్ కమిటీకి యూసఫ్‌గూడాలో 50 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఇచ్చింది. ఈ కమిటీ సభ్యులలో రెవెన్యూ బోర్డు ఉద్యోగులు, పబ్లిక్ వర్క్స్ శాఖ ఉద్యోగులు, సచివాలయం ఉద్యోగులు, డ్రైవర్ల కేంద్ర సంఘం వంటివి వున్నాయి. మంజూరయిన స్థలంలో 120 చదరపు గజాలు నాలుగేసి చొప్పున నిర్మాణానికి.

లంచంపడుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ పట్టివేత

హైదరాబాద్, సెప్టెంబరు 4— చిత్తూరు జిల్లా హాయల్పాడులో ఒక చిన్న పచారీ దుకాణం యజమానినుంచి 100 రూపాయల లంచం అడిగి తీసుకొన్న శానిటరీ ఇన్‌స్పెక్టరును అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. తర్వాత ఆయనపై ఆ ఉద్యోగిని అధికారులు విడుదల చేశారు.

శతాబ్దాంతంలో ప్రపంచ జనాభా ఆహారావసరాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4—ప్రస్తుతం ఇరిగేషన్ సదుపాయంగల భూమి విస్తీర్ణాన్ని 50 శాతం మేరకు పెంచితే మాత్రమే 2000 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభా ఆహారావసరాలను తీర్చడం సాధ్యపడుతుంది.

ప్రపంచ ఆహార, వ్యవసాయసంస్థ ప్రకటించే 'సిరెస్' అనే సూచికపై విషయం పేర్కొన్నది.

ఆహారం, నివాసం, ఆరోగ్యం విద్యా సదుపాయాల మాదిరిగానే నీరు కూడా సమృద్ధిగానే ఉన్నది. కాని దానిని పంపిణీచేయడంలోనే అసమానతలు తలెత్తుతున్నాయి.

హుబ్లీ సమీపాన గుడ్సు రైలుకు ప్రమాదం

హుబ్లీ, సెప్టెంబర్ 4—దక్షిణ మధ్య రైల్వేలోని హుబ్లీ డివిజన్‌కు చెందిన హుబ్లీ-గదగ్ సెక్షన్‌లో ఇక్కడినుంచి సుమారు 45 కిలోమీటర్లదూరంలో బినల్ కట్టి-హుల్కోటి స్టేషన్‌లమధ్య గుంతకల్లు వెడుతున్న ఒక గుడ్సు రైలుకు నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రమాదం సంభవించగా పదిహేడు వ్యాగన్‌లు పట్టాలను తప్పిపోయినట్టు డివిజనల్ ఆఫీసుకు అందిన వార్తలు తెల్పుతున్నాయి.

దండకారణ్య ప్రాజెక్టు

విశాఖపట్టణం టౌన్‌స్టేషన్ (ఎస్. ఇ రైల్వే) వద్ద క్రేన్‌ద్వారా అన్‌లోడింగ్, లోడింగ్, కంటైనింగ్ షో వెల్ ఎక్విప్‌మెంట్ క్రాలర్ ట్రాక్టర్లుగల హెవీ కన్‌సైన్‌మెంట్సు హాండ్లింగ్ చేయుటకు సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెకానికల్ డివిజన్, దండకారణ్య ప్రాజెక్టు జగదల్‌పూర్ వారిచే 20-9-75 తేదీ మ॥ గం॥ 3 000 వరకు కోరబడి తిరిగి అదేరోజు మ॥ గం॥ 3-30 తెరువబడును. కన్‌సైన్‌మెంట్సు. మినహరీ ఎక్విప్‌మెంటు (బరువు మరియు కొలతలు వగైరా)లతో కలుపుకొని టెండరు డాక్యుమెంట్లకు రు. 5/— లు (వాపసు ఇవ్వబడినది) మనీ ఆర్డరు (పోస్టలు ఆర్డరు ద్వారా చెల్లించి టెండరు డాక్యుమెంట్లు వైరీ ఆఫీసు నుంచి పొందవచ్చును. davp 595(17)/75

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

వాయిదా వేయబడిన కలప టెండరు నోటీసు

17-8-75 వ తేదీ ఆంధ్రజ్యోతి దైనందిన శ్రీకాళహస్తి పంచాయతి సమితికి సంబంధించిన కలప టెండరు తేదీని 10-9-75 వరకు పొడిగించడమైనది:

(సం) సి.ఆర్. మల్లేశ్వరరావు
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.
శ్రీకాళహస్తి

పేరు మార్పు

26 సం॥ల వయస్సుకలిగి అడిషనల్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ (లాండ్ రిఫారమ్స్) ఖమ్మం వారి ఆఫీసులో రెవిన్యూ డిపార్టుమెంటులో ఎల్. డి. క్లర్కుగాపనిచేయుచూ ప్రస్తుతం ఖమ్మం ప్రెస్‌బజార్‌లో (పోలీసు స్టేషన్, ఖమ్మం చౌక్) ఖమ్మం తాలూకా, ఖమ్మం జిల్లా పూర్వపు అడ్రసు హౌస్. నెం. 4-7-393 ఎసమియా బజారు, హైదరాబాద్ సిటీ కాచిగూడ పోలీసు స్టేషన్, హైదరాబాద్ తాలూకా, హైదరాబాద్ జిల్లా), (శాశ్వత అడ్రసు) (S/o లక్ష్మయ్య దంసకం బజారు, గార పోస్టు, గార పోలీసుస్టేషన్ ఎల్లందు తాలూకా, ఖమ్మంజిల్లా) నివసించుచున్న కె. కనకయ్య (S/o శ్రీ కె. లక్ష్మయ్య అనే నేను నా ప్రస్తుతపుపేరు "కొంగర భరత్‌కుమార్"గా మార్చుకొనుచున్నానని యిందుమూలంగా తెలియపరచుచున్నాను. ఇట్లు
కె. కనకయ్య

హిందీ పండితుల ఉద్యోగాలు

ప్రభుత్వ ఉత్తర్వుల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4—1974వ సంవత్సరం వరకు ప్రజాళిక ఉద్యోగాలుగా వున్న 16.0 మొదటి గ్రేడ్, 2582 రెండవగ్రేడ్ హిందీ పండితుల పుట్టోగాలను 1974-75వ సంవత్సరంనుంచి ప్రజాళికేతర పుట్టోగాలుగా మార్చుచేసి పునరుద్ధరించా ప్రభుత్వం జారీచేసినట్లు జానపదమండలి సభ్యులు కొల్లూరి కోటేశ్వరరావు, పి. భుజంగరావు నిన్న ఒక సంయుక్త ప్రకటన చేశారు.

దీనివల్ల స్థానిక సంస్థలు, ఎయిడెడ్ పాఠశాలలలోని హిందీ పండితుల పోస్టు లన్నింటిని 1975 మార్చివరకు ప్రభుత్వం పంజూరుచేసినట్లు కాగలదని వారు పేర్కొంటూ. 1975-76వ సంవత్సరానికి కూడా యీ ఉత్తర్వులను సత్వరం వర్తింపచేయాలని వారు కోరారు.

ప్రాథమిక పాఠశాలల హిందీ పండితుల ఉద్యోగాలను 1975-76 సంవత్సరానికి కూడా ప్రభుత్వం పునరుద్ధరించినట్టు ఆ ప్రకటనలో వారు పేర్కొన్నారు.

కారంచేడులో ఆంధ్రబ్యాంకి శాఖ

గుంటూరు, సెప్టెంబరు 4—ప్రకాశం జిల్లా కారంచేడు గ్రామంలో ఇటీవల ఆంధ్రబ్యాంకి బ్రాంచి తెరచారు. ఇది ఇండియాలో 334 వ బ్రాంచి, ఆంధ్రప్రదేశ్‌లో 35 వ బ్రాంచి కాగా, ప్రకాశం జిల్లాలో 13 వ బ్రాంచి.

ఈ బ్రాంచికి శ్రీ యార్లగడ్డ రంగనాయకులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ డాగర్లమూడి మధుసూదనరావు అధ్యక్షతవహించారు.

ఆంధ్రబ్యాంకి రీజినల్ మేనేజర్ శ్రీ ఎం. గోపాలకృష్ణయ్య అతిథులకు స్వాగతం చెప్పారు. ముందుగా ఈబ్రాంచి నిర్వహించి పరిచయంచేశారు.

సభలో శ్రీ డాగర్లమూడి శివరామప్రసాద్ కూడా ప్రసంగించారు. ఆంధ్రబ్యాంకి చీఫ్ ఏజెంటు శ్రీ ఎ. రామసుబ్బారావు వందన సమర్పణం చేశారు.

దేశంలో మార్పులపట్ల సరైన అవగాహన

యువకులకు సి. పి. ఐ. నాయకుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్4— దేశంలో ప్రస్తుతం దస్తున్నమార్పులను సక్రమంగా అవగాహనచేసుకుని, నిర్మాణాత్మకమైన పాత్రను నిర్వహించవలసిందిగా యువకులకు సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఎస్. కె. కృష్ణన్ నిన్న సలహా ఇచ్చారు.

రాష్ట్ర యువజన సమాఖ్య అరవ వారి కోర్పవాసికి నిన్న సాయంత్రం పరోజినీ దేవి హాల్‌లో శ్రీ కృష్ణన్ ప్రారంభోత్సవంచేశారు. ఆత్యయిక స్థితిని అయన హర్షించారు.

ఆత్యయిక స్థితి తర్వాత అభివృద్ధి నిరోధకులు, ప్రతిపక్షాల కుట్రలు భగ్నమయ్యాయన్నారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమం అమలులో ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు తీసుకున్న పూనికకు శ్రీ కృష్ణన్ అభినందనలు తెలుపుతూ, రాష్ట్రాభివృద్ధికి కాంగ్రెస్, సి.పి.ఐ., ప్రగతిశీల పార్టీలు ఒకే వేదికపైకి రావాలని విజ్ఞప్తిచేశారు.

సభ ప్రారంభానికి ముందు అఖిలభారత యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ అమరేంద్ర సిన్హా అరుణ పతాకాన్ని ఎగురవేశారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర స్వాగతం పలికారు.

సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, ప్రముఖ కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

తర్వాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలకు సినీ దర్శకులు శ్రీ వి. మధుసూదనరావు ప్రారంభోత్సవం చేశారు.

వ్యవసాయ మార్కెటు కమిటీ, ఖమ్మం.

No. 52/74-75. Date 28-8-1975.

టెండరు నోటీసు

ఖమ్మం వ్యవసాయ మార్కెటు కమిటీ యార్డులో ఈ దిగువ సూచించిన పనిచేయుటకు సీలువేసిన టెండర్లు పి.డబ్ల్యు.డి. ఆర్ & బి. జిల్లా పరిషత్ మరియు మునిసిపాలిటీలో రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్ల నుండి ది 18-9-75 సాయంకాలము 2-00 గంటల వరకు మార్కెటు కమిటి సెక్రటరీ గారిచే టెండర్లు తీసుకొనబడును. అదేరోజు ది 18-9-75 గం. 3-00 లకు సరచు టెండర్లు అప్పటికి హాజరైయుండు టెండరుదార్లు లేక వారి ఏజంట్ల సమక్షమున తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరము	అంచనా విలువ	కట్టవలసిన డిపాజిట్	టెండర్ ఫారం వెల	టెండర్ పూర్తి చేయు కాలము
1.	లెవలింగ్ ఆఫ్ యార్డు బి.టి. రోడ్డు పడమర K. మరియు N. దాగులు	రు. 22,200/-	2%	రు. 550/-	K 2
					రు. 10/-

టెండరు షెడ్యూలు ది 13-9-75 నుండి 17-9-75 వరకు కార్యాలయము పనిచేయు రోజులలో ఖరీదు చెల్లించి పొందవచ్చును. ధరావతు సొమ్ము కార్యాలయములో చెల్లించి రసీదు పొందవలయును. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు సమయములలో తెలుసుకొనవచ్చును. టెండరుదారు రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటు జతపరచవలయును.

(సం) యం. సింగయ్య
కార్యదర్శి

(సం) బయ్యన వీరయ్య
అధ్యక్షులు

ఆఫీస్ ఆఫ్ ది సెలక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీ: వరంగల్

Roc No. DB/Tenders/75 Date 1-9-1975

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనుల కొరకు సీలువేసిన టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి 16-9-1975 తేదీ మ॥గం. 3-00ల వరకు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్, వరంగల్ మునిసిపాలిటీ వారిచే తీసుకోబడి, తిరిగి అదేరోజు సా॥గం. 4-00 లకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళ ఖరీదు యొక్క రశీదుతో పాటు దరఖాస్తులు 12-9-75 తేదీ మ॥గం. 3-00ల వరకు కార్యాలయము పనిచేయు అన్ని రోజులలో తీసుకోబడును. ప్రతి పనికి ఎదురుగా తెలియపర్చబడిన ఎర్నెస్టు మనీ డిపాజిట్ మరియు టెండరు డాక్యుమెంట్ల ఖరీదు వరంగల్ మునిసిపాలిటీ యొక్క మునిసిపల్ ట్రెజరీలో డిపాజిట్ చేయాలి.

ఇతర వివరములు మునిసిపల్ యింజనీరు వారి కార్యాలయమునుండి కార్యాలయము పనిచేయు అన్ని రోజులలో పని గంటలలోపొందవచ్చును.

క్ర. నెం.	పని యొక్క పేరు	ఎస్టిమేటు మొత్తము	2½% డౌనెన్ ఇ.ఎం.డి	టెండరు షెడ్యూలు ఖరీదు	పనిపూర్తి చేయు కాలము
1.	వరంగల్‌లోని ఇంటెజార్‌గంజ్ పోలీసు స్టేషను సమీపములోని రోడ్డు జంక్షన్ వద్ద డ్రైయిన్‌పై మాన్‌హోల్ కవర్సు ఏర్పాటు చేస్తూ ఫుట్‌పాత్ వేయుట	6,700/-	168/-	10-00	మార్క్ అవుట్ తేదీ నుంచి ఒక నెల
2.	కాజీపేట క్రాస్ రోడ్స్ నుంచి కాజీపేట వద్ద మసీదు వరకు డ్రాస్ డ్రెయిన్ నిర్మించుట	18,500/-	463/-	10-00	మార్క్ అవుట్ తేదీ నుంచి 3 నెలలు
3.	పి.డబ్ల్యు.డి. రోడ్ ఎడమవైపున కాజీపేట క్రాస్ రోడ్స్ నుంచి మాంసపు మార్కెటు జంక్షన్ వరకు ఫుట్‌పాత్ వేయుట	17,100/-	428/-	10-00	మార్క్ అవుట్ తేదీ నుంచి 3 నెలలు
4.	పి.డబ్ల్యు.డి. రోడ్ పడి వైపున కాజీపేట క్రాస్ రోడ్స్ నుంచి మాంసపు మార్కెటు జంక్షన్ వరకు ఫుట్‌పాత్ వేయుట	14,900/-	373/-	10-00	-డిలో-

కమిషనరు & స్పెషల్ ఆఫీసరు
వరంగల్ మునిసిపాలిటీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సాంఘిక సంక్షేమ శాఖ

1975-76 సంవత్సరమునకు భారత ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉపకార వేతనములు

1975-76 సంవత్సరమునకు భారత ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉపకార వేతనములు పొందుటకు ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన లేదా నివాసమేర్పరచుకున్న అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. లోగడ తెలియపరచినట్టు ఉపకార వేతన ఫారములు అయా అధికారులకు యిచ్చుటకు ఆఖరుతేదీ 30-9-75. ఉపకార వేతనములు పొందేందుకు అర్హతలకు షరతులు మరియు నిబంధనలు.

ష

శ్రీశైలం ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి ఆర్థిక సహాయం

కేంద్ర మంత్రి శ్రీ పంత్ హామీ ఇచ్చినట్టు కర్నూలులో శ్రీ కె. బి. నరసప్ప వెల్లడి

కర్నూలు, సెప్టెంబరు 4—శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం శీఘ్ర గతిని జరగడానికి అవసరమైన ఆర్థిక సహాయమంతా చేయగలమని కేంద్ర జల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ హామీనిచ్చారు.

రాయలసీమ ప్లానింగ్, డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. బి. నరసప్ప ఈ విషయాన్ని నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు. ఆయన ఇటీవల శ్రీశైలం ప్రాజెక్టు సందర్శించి నిర్మాణం ఏమేని తనిఖీచేశారు. ఈప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిని జరగడానికి అవసరమైన నిధులు సమకూర్చుతున్నందుకు ముఖ్యమంత్రిని ఆయన అభినందించారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిని పూర్తిచేయవలసిన అవశ్యకతను గురించి శ్రీ నరసప్ప చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 45 కోట్లు ఖర్చుకాగలదని మొదట్లో అంచనావేయగా, అది ఇప్పుడు 150 కోట్లకు పెరిగినప్పటికీ, దీనివల్ల రాష్ట్రానికి ఏడాదికి అందు కోట్ల రూపాయల మేరకు ఆదాయం లభించగలదని, అందువల్ల దీని నిర్మాణం సత్వరమే జరగాలని శ్రీ నరసప్ప అన్నారు.

"ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం" అన్న విషయంపై హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు

కేవలం మహిళలు పనిచేసే పరిశ్రమలు

విశాఖపట్నం, సెప్టెంబరు 4-అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవాల నిర్వహణకు జిల్లాస్థాయిలో ఏర్పడిన కమిటీ విశాఖపట్నంలో సమావేశమై కేవలం మహిళలకే ఉద్యోగాలుకల్పించడానికి రెండు పరిశ్రమలు నెలకొల్పాలని నిర్ణయించారు.

ప్రింటింగ్ ప్రెస్, వస్త్రాలపై రంగులు, ప్రింట్‌లు వేయడానికి ఒక ఫ్యాక్టరీ నెలకొల్పాలని ఈ కమిటీ నిర్ణయించింది.

విశాఖపట్నంలో రేవు కార్మికునిపై హత్యా ప్రయత్నం

నల్లురుకి ఆరున్నర సంవత్సరాల కఠిన జైలు శిక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 4— విశాఖ రేవు కార్మికుడు దొనే నరసింహులును హత్యచేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణపై నల్లురు బర్మా కాండీకులకు కాండకట్ల దాబూరావు అనే బాణీ, కోడా కామరాజు, పువ్వాడ బాబూరావు అనే ఉరుమ్‌గాడు, చీపురుపల్లి అప్పనరావు-అనే సెంటు సెషన్స్ జడ్జి శ్రీ పి. వి. శేషాచారి ఆరున్నర సంవత్సరాల కఠిన జైలు శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 1972లో ఆ నల్లురు ముద్దాయిలు నరసింహులును కత్తులతో పొడిచారు. సోడా సీసాలు కూడా విసిరారు. శ్రీ నరసింహులు దేహంపై 18కి తిపోట్లు వున్నాయి. నరసింహులు మరణించాడన్న అభిప్రాయంతో ముద్దాయిలు పారిపోయారు. కొంతకాలం ఆ నలుగురు ముద్దాయిలు పరారీలో వున్నారు.

కమాండెంట్ కె. జగన్నాథరావు పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వెంకటరావు, కంచరపాలెం సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం. అమ్మిరెడ్డి, ముద్దాయిలను అరెస్టు చేసి కేసు పెట్టారు.

వాల్తేర్ స్టేషన్‌లో విశ్రాంతి భవనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబర్ 4— ప్రజల సౌకర్యానికి వాల్తేర్ రైల్వే స్టేషన్‌లో బాలు పిడకల విశ్రాంతి భవనానికి ఆగ్నేయ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. కె. చక్రవర్తి మొన్న ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ విశ్రాంతి భవనంలో సామాన్య ప్రజలు తక్కువ ఖర్చులో విశ్రాంతి తీసుకొనడానికి అవకాశం లభిస్తుంది. ఈ భవనంలో ఒక్కొక్క మంచానికి 24 గంటలకు రెండు రూపాయల చొప్పున వసూలు చేస్తారు.

వాల్తేర్ స్టేషన్‌లో ఈచరకే ఎయిర్ కండిషన్డ్ రిఫ్రెషింగ్ రూమ్, రెండు ఆర్థికరీ రిఫ్రెషింగ్ గదులు వున్నాయి.

ప్రయాణీకులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలన్న కార్యక్రమంలో భాగంగా ఈ విశ్రాంతి భవనాన్ని ఏర్పాటుచేసినట్టు శ్రీ చక్రవర్తి చెప్పారు.

వాల్తేర్ స్టేషన్‌లో బుకింగ్ రిజర్వేషన్ ఏర్పాట్లను పటిష్టంచేయడం జరిగిందని, కడపిన, కడపిన మేలో అదనంగా బుకింగ్ సెంటర్ తెరవాడమని, అదే నెలలో అదనంగా భోజనశాల కూడా ఏర్పాటుచేయడం జరిగిందని శ్రీ చక్రవర్తి తెలియజేశారు.

వంట గదులలో పొగ నివారించడానికి బుకింగ్ గ్యాస్ పద్ధతిని ప్రవేశపెట్టనున్నట్టు ఆయన వెల్లడించారు.

శ్రీకాకుళంలో క్విక్ మెయిల్ సర్వీస్ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, సెప్టెంబరు 4 — శ్రీకాకుళంలో క్విక్ మెయిల్ సర్వీసును జిల్లా కలెక్టరు శ్రీ టి. మునివెంకటప్ప నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమానికి జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. అనంతశయన రెడ్డి అధ్యక్షతవహించారు.

తొలుత తపాలా కార్యాలయాల సూపరింటెండెంటు శ్రీ ఎస్. వి. ఎస్. స్వామి అతిథులకు స్వాగతం చెప్పి, క్విక్ మెయిల్ సర్వీసు లక్ష్యాలు, ఆశయాలు, సర్వీసు వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలగురించి వివరించారు.

పోస్టల్ సూపరింటెండెంటు జిల్లాకలెక్టరుకు, తపాలా ఉద్యోగులు టీహార్, దిరిస్సా వరదాదాదిలకు సహకారం నిచ్చినందుకు వారికి వీరాళంగా ఇచ్చిన 101 రూపాయల మొత్తాన్ని అందచేశారు. శ్రీ శర్మ వందన సమర్పణ చేశారు.

భీమ్‌సింగ్ చక్కెర ఫ్యాక్టరీ

1.29 లక్షల షేర్లు వసూలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం: సెప్టెంబర్ 4— జిల్లా కలెక్టర్ శ్రీ కె. జయధారరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ కె.వి.ఎస్. పద్మనాభరాజు, శ్రీ కె. అప్పలస్వామి, మరి ఇద్దరు భీమ్‌సింగ్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్లు ఆ ఫ్యాక్టరీకి ఇప్పటివరకు 1.29 లక్షల విలువగల షేర్లు సంపాదించారు.

వ్యవసాయానికి 23 లక్షలు కేటాయింపు

కర్నూలు, సెప్టెంబరు 4— దుర్భిక్ష ప్రాంతాలకు చేసిన కేటాయింపుల క్రింద కర్నూలు జిల్లాకు కోటి రూపాయలు కేటాయించడం జరిగిందని. ఇందులో 23 లక్షల రూపాయలు వ్యవసాయానికి ఖర్చుచేస్తామని వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ అచ్యుతరామయ్య చెప్పారు.

ఘాసార పరిరక్షణ, బహుళ పంటలు మొదలగు కార్యక్రమాలకు ఈ సొమ్ము వినియోగించనున్నట్టు ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అమలుజరపడానికి 100 మంది కార్యకర్తలకు శిక్షణ జరిపినట్టు ఆయన తెలియచేశారు.

పంటలు పండించడం, నీటి వినియోగం, ఇతర వ్యవసాయ కార్యక్రమాలలో ఈ కార్యకర్తలు చిన్నరైతులకు సలహా లివ్వగలరని శ్రీ అచ్యుతరామయ్య వివరించారు.

కె. సి. కెనాల్ ఆయకట్టు హెచ్చింపు

కర్నూలు— కడప రెండ్వ ఆయకట్టును ప్రస్తుతంవున్న 70 వేలఎకరాలనుంచి లక్ష ఎకరాలకు పెంచాలని సంకల్పించారు.

కె.సి. కెనాల్, తుంగభద్ర లోలెవెల్ కెనాల్ క్రింద ఆయకట్టు ప్రాంతంలో సాగును పెంచడానికి ఉద్దేశించిన పథకాలగురించి చర్చించడం జరుగుతున్నది.

ఆంధ్ర యూనివర్శిటీలో కొత్త కోర్సులు

పారిశ్రామిక సంబంధాలు, కార్మిక సంక్షేమశాఖ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 4—ఆంధ్ర యూనివర్శిటీ లోసోషియాలజీ, సోషల్ వర్క్, పారిశ్రామిక సంబంధాలశాఖను మాడుగా విభజించి, కొత్తశాఖను సృష్టించారు.

పారిశ్రామిక సంబంధాలు, కార్మిక సంక్షేమశాఖకు అధిపతిగా శ్రీ బి.వి.ఎస్. పాత్రుడిని నియమించారు.

పారిశ్రామిక సంబంధాలు, కార్మిక సంక్షేమ శాఖలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుగా వుంటుంది. రెండు సంవత్సరాల కోర్సుగా వుండే ఈ తరగతి వృత్తి ప్రాధాన్యతగలది.

ఫ్యాక్టరీ చట్టం ప్రకారం ఈ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులను సంక్షేమశాఖాధికారులుగా, లేబర్ ఆఫీసర్స్‌గా నియమించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది.

భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం నియమించే లేబర్ ఆఫీసర్లు, సంక్షేమ శాఖాధికారుల పదవులకు నియమితులయ్యే అభ్యర్థులు ఈ కోర్సును పూర్తిచేయవలసి వుంటుందని శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు తెలియజేశారు.

విశాఖపట్టణంలో ఇన్‌కంటాక్స్ కస్టమ్స్ అధికారుల దాడులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, సెప్టెంబరు 4—ఇన్‌కంటాక్సు సెంట్రల్ ఎక్సయిజ్ అధికారులు నిన్న ప్రకాశ్ కన్యూమర్సు కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ బి. జగన్నాథరావు ఇంటిపై దాడిచేసి మూడు కిలోగ్రాముల బంగారు, బంగారు నగలను, 12 వేల రూపాయల ప్రామిసరీ నోటులను స్వాధీనంచేసుకొన్నారు.

కస్టమ్స్ శాఖకు చెందిన రమేజింగ్ సిబ్బంది అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ఎ. ఎం. మొహిద్ నాయకత్వాన లైబీరియన్ నౌకను సోదాచేసి 32 వేల రూపాయల విలువగల విదేశ కరెన్సీని, విదేశ వస్తువులను స్వాధీనంచేసుకొన్నారు.

సల్లురు స్మగ్లర్ల అరెస్టు

స్మగ్లింగ్ కార్యకలాపాలను జరుపుతున్న సల్లురు ఊర్లకు చెందిన చింతపల్లి చిన్నయ్య, కొలిపోడు అప్పలకొండ, చింతపల్లి జాతారావు, వాడపల్లి చిట్టిబాబు అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు. దీనితో విశాఖపట్టణంలో మీసా క్రింద అరెస్టు అయినవారి సంఖ్య పదికి పెరిగింది.

విదేశ టేప్ రికార్డర్ స్వాధీనం

కస్టమ్స్ రమేజింగ్ ఆఫీసర్ శ్రీ పి. రాజేన్‌బాబు మొన్న కొత్తపల్లి నారాయణరావు అనే వ్యక్తినుంచి 1275 రూపాయల విలువచేసే విదేశీ టేప్ రికార్డర్ మూడు క్యాసెట్లు స్వాధీనం చేసుకొన్నారు. అదేరోజున సూర్యాబాగ్‌లో ఒక ఇంటిని సోదాచేసి 2500 రూపాయల విలువచేసే విదేశీ టేప్ రికార్డర్‌ను, విదేశీ సిగిరెట్స్‌ను స్వాధీనంచేసుకొన్నారు.

విసుకొండ దేవాలయానికి ధర్మకర్తల నియామకం

విసుకొండ, సెప్టెంబరు 4— గుంటూరు జిల్లా విసుకొండ శ్రీనివాస నగరులోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి ధర్మకర్తల బోర్డుగా గుంటూరు అసిస్టెంట్ కమిషనరు ఇటీవల తక్రింది వారిని నియమించారు:

సర్వశ్రీ ఎం.సీతారామరాజు అధ్యక్షులు, జక్కా మహాసంధి, కె. గురునాథశర్మ, దీతిరాల సత్యనారాయణ, గుడిపాడ వెంకటేశ్వర్లు సభ్యులు.

ఖమ్మంజిల్లాలో ఈ ఏడాది నెహ్రూ యువక కేంద్రం

పిడుగు రాళ్లపల్లి సభలో శ్రీ భాట్టం వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, సెప్టెంబర్ 4— ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది నెహ్రూ యువక కేంద్రం ప్రారంభంకాగలదని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరాములు వెల్లడించారు.

భద్రాచలంకు 25 మైళ్ళ దూరంలో వున్న ఏడుగురాళ్ళపల్లి గ్రామంలో 150 వేల రూపాయలఖర్చులో గిరిజనుల కోసం నిర్మించిన పదిపడకల ఆస్పత్రిని నిన్న ఉదయం మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ ఈ విషయం చెప్పారు. ఆయన ఇదే సమయంలో 60 వేల రూపాయల ఖర్చులో నిర్మించనున్న సిబ్బంది క్వార్టర్సు కూడా శంకుస్థాపన చేశారు. శ్రీ పొద్దుటూరి గిరిజన సంక్షేమ శాఖ మంజూరుచేసింది. దీని నిర్వహణ బాధ్యతను పంచాయతీరాజ్‌శాఖ చేపట్టింది.

కూనవరం పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడు స్వాగతం చెప్పారు.

ఈ సభకు అధ్యక్షతవహించిన జిల్లా కలెక్టర్ శ్రీ వి. వి. ఆర్. కె. ప్రసాద్ మాట్లాడుతూ, సమగ్ర గిరిజనాభివృద్ధి కార్యక్రమంలో ఆరోగ్య పథకాలను కూడా చేర్చడానికగల అవకాశాలను పరిశీలించవలసిందిగా మంత్రిని అర్థించారు.

మంత్రి శ్రీ భాట్టం శ్రీరాములూర్తి తన ప్రసంగంలో ఈ ఏడాది రాష్ట్రంలో అయిదు నెహ్రూ యువక కేంద్రాల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని, ఇందులో ఒకటి ఖమ్మం జిల్లాలో ప్రారంభింపగలదని చెప్పారు.

జిల్లాలో యువజన సంక్షేమ సంఘం చక్కగా పనిచేసినదని మంత్రి అభినందించారు.

గిరిజనులకు భూమి పంపిణీ

మంత్రి శ్రీ భాట్టం 11 మంది గిరిజనులకు 55 ఎకరాల భూమి పంపిణీకి పట్టాలు ప్రదానం చేశారు.

భద్రాచలం సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు మంజూరుచేసిన అయిదువేల రూపాయల స్వల్పకాలిక ఋణాన్ని ఏడుగురాళ్ళపల్లికి చెందిన 33 మంది గిరిజనులకు మంత్రి అందజేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీభవనసుందర రెడ్డి, భద్రాచలం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీ గోపాలరావు, భద్రాచలం కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ శ్రీ పి. మాధవరావుకూడా ప్రసంగించారు.

రాష్ట్ర యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ లింగయ్య వందన సమర్పణ చేశారు.

భద్రాచలంలో హరిజనులకు నివేశన స్థలాలు

మంత్రి శ్రీ భాట్టం భద్రాచలంలో 80 మంది హరిజనులకు నివేశన స్థలాలకు పట్టాలు ప్రదానం చేశారు.

రేపాల గ్రామంలో యువకుల శిబిరం

బుచ్చిరెడ్డిపాలెం, సెప్టెంబరు 4— ఇటీవల నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం సమితికి చెందిన రేపాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధ్వర్యాన నెల్లూరు శ్రీ సర్వోదయ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులతో కూడిన యువక శిబిరాన్ని బుచ్చి సమితి అధ్యక్షులు శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి ప్రారంభించారు. శిబిరం జాతీయ సేవాపథకం కింద ఏర్పాటుచేశారు.

సభకు సర్వోదయ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎం. మాధవరావు అధ్యక్షతవహించి సేవాపథకం ఆదర్శాలను వివరించారు.

జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ గోపాల కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ, ప్రభుత్వం అమలు జరుపుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎంతవరకు సామాన్య ప్రజలు అందుకున్నదీ యువకులు తమ శిబిరాలలో తెలుసుకోగలరన్నారు.

కాలేజీ కరస్పాండెంట్ శ్రీ వి. సి. సుబ్బారాయుడు వీరికి సహకరించవలసినదిగా గ్రామస్థులను విజ్ఞప్తి చేశారు.

వి. డి. ఒ. శ్రీ కె. శ్రీనివాసరావు, శ్రీ కొండారెడ్డి, శ్రీ దశరథరామిరెడ్డి ప్రభృతులు కూడా సభలో మాట్లాడారు.

తొలుత శిబిరం అధ్వర్యుడు శ్రీ జి. నరసింహం స్వాగతం పలికారు. శ్రీ ఎం. రామమూర్తి చివరలో వందనసమర్పణ చేశారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ జి. అదిశంకరరెడ్డి, స్థానిక ఉపాధ్యాయులు, యువకులు, గ్రామాభివృద్ధి అధికారి కార్యక్రమానికి చేయూతనిచ్చారు.

పల్లెలు - బస్తీలు

మంచిర్యాల

ఇటీవల తెలంగాణా ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం మంచిర్యాల శాఖ సర్వసభ్య సమావేశం శ్రీ డి. రామలింగయ్య అధ్యక్షతన జరిగినది. పూర్వ అధ్యక్ష కార్యవర్గం జరిపిన కారణంగా నివ్వడిన ఖాళీలో శ్రీ ఎస్. సర్వేశ్వరరెడ్డి అధ్యక్షులు, శ్రీ పుతుండాక సుధాకర్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీరాములపేట

ఇటీవల స్థానిక ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం వార్షికోత్సవం జరిగిన సందర్భంగా ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: శ్రీ టి. రామచంద్రరావు అధ్యక్షులు, శ్రీ ఎస్. కృష్ణారావు ఉపాధ్యక్షులు, శ్రీ ఎ. భాస్కరరావు కార్యదర్శి, శ్రీ ఇ. జగన్నాథరావు సహకార్యదర్శి, శ్రీ టి. చంద్రశేఖర్ కోశాధికారి, శ్రీ కె. కృష్ణప్రసాద్ సంపాదకులు.

హుజూరాబాద్

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పంచాయతీ సర్పంచ్ శ్రీ బి. జగన్నాథనాయుడు ఇటీవల కొత్తగా నెలకొల్పిన రేడియో సూపర్‌వైజర్ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా అసిస్టెంటు రేడియో ఇంజనీరు శ్రీ మహమ్మద్ ఇబ్రహీం, తదితరులు హాజరైనారు.

వినుకొండ

గుంటూరుజిల్లా వినుకొండ రోటరీ క్లబ్బువారు ఇటీవల మూడు రోజులపాటు అయిదు సంవత్సరాలలోపు అయిదువందల మంది పిల్లలకు విదేశీ పోలియో మందులను ఉచితంగా పంచారు.

గోపాలపట్నంలో జిల్లా పరిషత్తు హైస్కూల్ కొత్త భవనం

డి.ఆర్.డి.ఎ చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, సెప్టెంబర్ 4-గోపాలపట్నంలో జిల్లా పరిషత్తు హైస్కూల్ భవనానికి మొన్న జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ కె. సత్యరాజు ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనాన్ని 15 వేల రూపాయల వ్యయంతో నిర్మించారు.

ఇందులో అయిదువేల రూపాయలు పర్తక సంఘంవారు విరాళంగా ఇచ్చారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో శ్రీ సత్యరాజు ప్రసంగిస్తూ, విశాఖపట్టణం వాణిజ్యమికంగా శీఘ్రగతిని అభివృద్ధిచెందుతున్నందువల్ల విశాఖపట్టణానికి 20 మైళ్ళ వరకు బంజుదూడులను పట్టాలివ్వవలసిన నిబంధనలు వెల్లడించినట్టు వెల్లడించారు.

నెమ్మదర్కా ఇళ్ళ నిర్మాణానికి 28 హరిజన కుటుంబాలకు 5000 రూపాయలను శ్రీ డి. ఆర్. ఓ. వంపిణీ చేశారు.

హరిజన కాలనీల నిర్మాణం జరిగి నప్పుడు ఆ కాలనీల ఇళ్ళ యజమానులు యజమానులు తిరిగి చెల్లించడంవల్ల షెడ్యూల్డ్ కులాల గృహనిర్మాణ పథకాన్ని నిలిపివేసినట్టు ఆయన వెల్లడించారు.

అంతకు ముందు అనకాపల్లి పర్తక సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఏ. నూకరాజు అదేపాతకాలపు షరొక భవన నిర్మాణానికి శంకుస్థాపన ఒకారు.

గోపాలపట్నంలో జూనియర్ కాలేజి నెలకొల్పవలసిందిగా పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. ఎస్. అప్పలనాయుడు ప్రభుత్వాన్ని అర్థించారు.

హైస్కూలు కమిటీ కార్యదర్శి శ్రీ టి. సుబ్బారావు సభకు అధ్యక్షతవహించారు. కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. అప్పలనరసింహం స్వాగతం చెప్పారు.

'విజయ విలాస సభ' వార్షికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4 — సాహితీ సాంస్కృతిక సంఘం "విజయ విలాససభ" నందు వార్షికోత్సవాలు చేసేత పరిశ్రమశాఖ మంత్రి శ్రీ కె. ఏ. కేశవులు అధ్యక్షతన ఇటీవల రవీంద్రభారతిలో జరిగాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అవుల సాంబశివరావు ముఖ్యఅతిథిగా ఈ వార్షికోత్సవాలను నడిపారు.

ఈ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను సినీ నటుడు శ్రీ ఎం. అమర్‌నాథ్ ఆవిష్కరించారు.

తెలుగు సినీ రంగంపై శ్రీ రోహిణి కుమార్ వ్రాసిన "దర్శి పాతపాటే" అనే పెపర్‌ను అందరు ముందు ఈ సంఘం సభ్యులు ప్రదర్శించారు. దీనికి శ్రీ రోహిణికుమార్ దర్శకత్వం వహించారు.

మంత్రి శ్రీ కె. వి. కేశవులు ప్రసంగిస్తూ, నటులను పేదపేదన ప్రశంసించారు. దాన్యత గల ఉద్యోగాలలో పని చేస్తూ, తమ కళా కౌశలాన్ని ప్రతి నటుడు ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించారని అయన అన్నారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ అవుల సాంబశివరావు ప్రసంగిస్తూ సినీరంగంలో యింత రాజకీయం, ఇంత దుష్టు పుంటుందని ఈ నాటకం చూచే దాకా తమకు తెలియదని అన్నారు. నాటక రచయితలే కాదుండా. ఇందులోని ప్రతి కళాకారుడు కాకలు తీరిన వాడేనని రుజువు చేసుకున్నారని ఆయన అన్నారు.

సంతానప్రాప్తిపేర మోసగాని దురంతం: సూర్యాపేటకు సమీప గ్రామంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, సెప్టెంబరు 4—నల్లగొండ జిల్లా సూర్యాపేటకు 50 కిలోమీటర్ల దూరాన పెరిచాల అనే గ్రామంలో శ్రీదూపాటి వీరమల్లయ్య, శ్రీమతి సోదరుడు అనే దంపతులు వున్నారు. వారికి బాలారిష్టంగా సంతు కలగలేదు.

ఇటీవల ఆ వూరికి ఒక మోసగాడు వెళ్ళాడు. పిల్లలు లేనివారికి మంత్ర తంత్రాలతో సంతతిని కలుగచేస్తానని, కడుపు పండిన తరువాతనే తనకు కట్నం, వాడుకలను ఇవ్వవలసునని ప్రచారం చేశాడు. ఆ ప్రచారాన్ని ఈ దంపతులు నమ్మారు.

ఒకరోజు రాత్రి ఈ దంపతులను తీసి పోలిమేర చర్చకు రమ్మనమని మోసగాడు ఆహ్వానించాడు. వారు వెళ్ళారు. దారా ప్రొద్దుపోయేవరకు ఏదో తంతు జరిపాడు. పత్రిని పూజ కలిగిన పాలను తర్వాత ఎక్కువ మోతాదులో, భార్యకు తక్కువ మోతాదులో ఇచ్చి త్రాగమన్నాడు. వారు త్రాగారు.

వెంటనే వారికి మైకం కమ్మి స్పృహ తప్పిపోయినది. మైకంలో వుండగానే భర్తను ఆ మోసగాడు తుంపివేశాడు. మైకంలోవున్న అతని భార్య దుంపివేయబడ్డ బంగారు ఆభరణాదుల నన్నింటిని దులుపుకొని మోసగాడు పరారయిపోయాడు.

ఈ దుస్సంఘటన గత నెల 25వ తేదీన జరిగినది. పరువాడు గ్రామీణులు తంతోపతంతాలుగా వెళ్ళి పరలోకంచేరివున్న అపోమిని, నిస్పృహలో వున్న ఆయన భార్యను కడుగాని దిగ్భ్రాంతులయాడు.

సూర్యాపేటలోని ప్రభుత్వం ఆసుపత్రి వైద్యుడు శ్రీ కృష్ణారెడ్డి ఆప్రదేశానికి వెళ్ళి శవాన్ని పోస్టుమార్టం చేశాడు. తరువాత దహన సంస్కారాలు జరిగాయి.

తుంగతుర్తి పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ జి. ప్రకాశరావు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ దుర్ఘటన ఈ ప్రాంతం ప్రజలలో కలవరం కలిగించినది.

రెండు తాలూకాలలో మిగులు భూమి

8.20 ఎకరాలు పున్నట్టువార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొప్పూరు, సెప్టెంబరు 4—మా మండలంలో చట్టం చదువు ఇంతవరకు పశ్చిమ గోదావరి జిల్లా కొప్పూరు, తణుకు, పోలవరం తాలూకాలలో 6509 కేసులు నమోదయినాయి.

కాగా, కొప్పూరు తాలూకాకు చెందిన 78 కేసులలో గొల్లగూడెం గ్రామానికి చెందిన శ్రీ పద్మనాభం జగన్నాథం అనే వారు పదిహేడు మెట్టభూమి, తణుకు తాలూకాలో పూర్తయిన 30 కేసులలో మునగాలకు చెందిన శ్రీ కేతల వెంకటరెడ్డి రెండెకరాల పదిహేడు మాగాణి భూమిని మిగులు భూమిగా నిర్ణయించారు.



నేటి ప్రఖ్యాత వైద్యులలో ఒకరు

పళని డాక్టరు కాళిమిత్రు RMP (ind) V. V. C. A. M. I. H.

మీ పట్టణానికి విచ్చేస్తున్నారు.

అన్ని రకముల ప్రమాద వ్యాధులు, అజీర్ణం, చర్మ వ్యాధులు, పైల్సు, నాన్‌ఫ్రెండ్ సమస్యలు అన్ని రకముల అవ్యయలకు స్వయంగా చికిత్స చేస్తారు.

ఒక నెల దినముల చికిత్సకొరకు

ఫైర్‌కాను సెట్టురు. 90-00
అస్తమా సెట్టురు. 124-00
చర్మ వ్యాధులకు సెట్టురు. 92-00

మద్రాసు (బ్రాంచి: నెం. 45, రైతుపేట్ వీధి, మన్నాడి (పోస్టు: 21448) మద్రాసు-1 లోని మా గ్రామీణ డాక్టర్లను ప్రతినెల 1 నుంచి 7 వరకు కలవి మందులు పొందవచ్చు.

ప్రతినెల మా డాక్టర్లను దిగువ ప్రదేశములలో కలుసుకోవచ్చును.

ప్రతి నెల	తేదీ	
విజయవాడ :	4	శ్రీ లక్ష్మీవిలాస్ (మోతకపల్లి కేఫ్), బీచింట్ రోడ్డు, గవర్నర్‌పేట. ఉ॥ 9-00 నుంచి సా॥ 4-00 వరకు
గుంటూరు :	5	ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్ ఉ॥ 9-00 నుంచి సా॥ 3-00 గంటలవరకు
నెల్లూరు :	6	శ్రీ కోయిలా లాడ్జి, కె. టి. పీఠి. ఉ॥ 9-00 నుంచి సా॥ 4-00 గంటల వరకు
తిరుపతి :	7	హోటల్ ప్రియాన్, రైల్వే స్టేషనుప్రక్క ఉ॥ 9-00 నుంచి మ॥ 12-00 గంటల వరకు
చిత్తూరు :	7	ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్, మ॥ 2-00 నుంచి సా॥ 6-00 వరకు

PALANI SIDDHAR MEDICAL HALL
Phone:315. PALANI-524601. Tamilnadu. Grams:Siddhar



నల్ల మచ్చలకాయ దొలచుపురుగు మరియు ఇతర కాయదొలచు పురుగులు, ఎర్రనల్లి మీ ప్రత్తి పంటను నాశనం చేస్తున్నాయా?

అతి శక్తివంతమైన సిస్టమిక్ మరియు స్పార్శిక క్రిమినాశని

నువక్రాన్ 40

స్ప్రేచేసి వాటిని నిర్మూలించండి

ఒకసారి మొక్కలలోనికి గ్రహింపబడిన తర్వాత నువక్రాన్ వర్షమువల్ల కొట్టుకొని పోదు.
నువక్రాన్ స్పార్శిక క్రిమినాశని కనుక వర్షపుదుగును తక్షణం సంహరిస్తుంది.
నువక్రాన్ రసము పీల్చెడి పచ్చపల్లి, తెల్లనల్లి, త్రిప్సులను కూడా శక్తివంతముగా సంహరిస్తుంది.
బ్లాక్ ఆరమ్ తెగులు, పక్షికన్ను మచ్చలతెగులు సోకితే ద్రవరూపములోనున్న శిలీంద్ర సంహారిణి కుమాన్ యల్ నువక్రాన్ 40తో కలిపి స్ప్రే చేయండి.

సీబా-గాయగీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
అగ్రో కెమికల్స్ డివిజన్,
198, కె. టాటా రోడ్, బొంబాయి 400 020

RADEUS/CG-2/75

డిస్ట్రిబ్యూటర్లు:

మెస్సర్స్ క్రిషి కెమికల్ ఏజెన్సీస్,
33-12-41, దంగేడి నారాయణస్వామి స్ట్రీట్,
ఉర్వశి థియేటరు వద్ద,
రాజమండ్రి.
మెస్సర్స్ శ్రీ రాజేశ్వర ట్రేడర్సు,
27-23-238, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ.
బ్రాంచి: తీరువరూరు.

మెస్

క్రీడాభిరామం

ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ల మధ్య నాల్గవ టెస్టు డ్రా

లండన్, సెప్టెంబరు 4—ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల మధ్య ఇక్కడ జరిగిన నాల్గవ క్రికెట్ టెస్టు నిన్న డ్రాలో ముగిసినది. దీనిలో ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా విజయం సాధించింది.

ఫాలోఆన్ అయిన ఇంగ్లండ్ జట్టు రెండవ ఇన్నింగ్సులో 598 పరుగులు చేసింది.

ఆ తర్వాత ఈ పోటీలో గెలవడానికి ఆస్ట్రేలియా 90 నిమిషాలలో 198 పరుగులు చేయవలసివుంది. అయితే ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా జట్టు రెండు వికెట్ల నష్టానికి 40 పరుగులు చేయడంతో ఆట డ్రా అయింది.

ఈ సిరీస్‌లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల మధ్య నాలు టెస్టు పోటీలు జరగగా ఒక టెస్టులో ఆస్ట్రేలియా గెలిచింది. మిగతా మూడు టెస్టులు డ్రాలో ముగిశాయి.

నాల్గవ టెస్టు స్కోర్ వివరాలు:

ఆస్ట్రేలియా: మొదటి ఇన్నింగ్సు 9 వికెట్లకు 532 పరుగులు, రెండవ ఇన్నింగ్సు: రెండువికెట్లకు 40 పరుగులు

ఇంగ్లండ్: మొదటి ఇన్నింగ్సు: 191 పరుగులు, రెండవ ఇన్నింగ్సు 598 పరుగులు.

కెప్టెన్ పదవినుంచి ఇయాన్‌ఛాపర్ విరమణ

30 టెస్టుపోటీలలో ఆస్ట్రేలియాజట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన ఇయాన్ ఛాపర్ కెప్టెన్ పదవినుంచి విరమిస్తున్నట్టు నిన్న ఇక్కడ ప్రకటించాడు.

తనను ఎన్నికచేస్తే ఆస్ట్రేలియా జట్టులో అటగానిగా మాత్రం వుండగలనని ఆయన తెలిపుకోలేదు.

అంతర్ విశ్వవిద్యాలయాల బాడ్మింటన్ పోటీలు

హైదరాబాద్, సెప్టెంబరు 4— అంతర్విశ్వవిద్యాలయాల దక్షిణ మండలం బాడ్మింటన్ (ఎటిల్) పోటీలలో కడపటి ఏడాది విజేతలు కేరళ, మద్రాసు పురుషుల, స్త్రీల జట్లు నిన్న సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

స్త్రీల, పురుషుల జట్టులలో సెమీ ఫైనల్స్‌కు చేరుకొన్న ఉస్మానియా యూనివర్సిటీ నాగపూర్, ఉస్మానియా పురుషుల జట్టు కూడా సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నది.

అవినీతిపరులైన ప్రభుత్వాధికారులు

తొలగింపుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4—అవినీతిపరులైన అధికారులను తొలగించి, పాలనా యంత్రాంగాన్ని ప్రక్షాళనం చేసేనిమిత్తం రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా, నిజాయితీ విషయంలో అనుమానం వున్న అధికారులలో 50—55 ఏళ్ళ వయస్సులో వున్న వారి కేసులను పరిశీలిస్తున్నారు.

అఖిలభారత సర్వీసులు, కేంద్ర సర్వీసులకు సంబంధించి క్యాబినెట్ సెక్రటేరియట్‌లోని పర్సనల్‌శాఖ, హోం మంత్రిత్వశాఖలు వీటిని సమీక్షిస్తాయి.

విపణివీధి

పెండ్లి, బంగారం ధరలు

బొంబాయి, సెప్టెంబరు 4—

బంగారం స్టాండర్డ్	539-00
పెండ్లి (.996)	1200-00
(.916)	1182-00

మద్రాసు, సెప్టెంబరు 4—

బంగారంస్టాండర్డు పదిగ్రాములు	555-00
పెండ్లి కిలో	1225-00
పది గ్రాములు	12-35

చక్కెర

మద్రాసులో	470-00 472-00

ధాన్యం

విజయవాడ, సెప్టెంబరు 4—

మసూరి	126-66
అట్కులు	112-00
బియ్యం మసూరి	225-00
అట్కులు	185-00

గుడివాడ, సెప్టెంబరు 4—

మసూరి ధాన్యం	124-00
అట్కులు ధాన్యం	110-00

నూనెలు

వేరుసెనగ నూనె	771-00

బెల్లం

తాడేపల్లిగూడెంలో ఒకటవరకం	246-00
మూడవరకం	210-00

అపరాలు

మినుములు క్వింటాల్	250-00
పెసలు	204-00
పెసలు	160-00
కందులు	164-00
ధనియాలు	360-00

విశాఖ రేవులో అహారవాణిజ్య సంస్థ కొత్తరికార్డు

విశాఖ రేవునుంచి సరకును తరలించడంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 4— విశాఖ రేవునుంచి సరకును తరలించడంలో ఆగస్టునెలలో ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థ కొత్తరికార్డు సృష్టించింది. ఆగస్టులో ఆ సంస్థ రేవు నుంచి మొత్తం లక్ష పదివేల 47 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను రవాణా చేసింది. ఇది విశాఖరేవు చరిత్రలో కూడా రికార్డే. అంతకుముందు కడచిన ఏప్రిల్‌నెలలో లక్ష 958 టన్నుల ఆహార ధాన్యాలను తరలించారు.

విశాఖ రేవునుంచి నగటున రోజుకు 68 వ్యాగన్‌ల చొప్పున మొత్తం 5038 వ్యాగన్‌లను లోడ్ చేశారు.

ఆగస్టు 10వ తేదీన ఒక్కరోజున 5336 మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలను, ఎరువులను తరలించి రికార్డు సృష్టించారు.

ఆగస్టు నెలలో ఎరువుల తరలింపులో కూడా ఆహార వాణిజ్య సంస్థ రికార్డు సృష్టించింది. ఆగస్టులో మొత్తం 53216 మెట్రిక్ టన్నుల ఎరువులను విశాఖ రేవునుంచి తరలించారు.

రేవునుంచి ఎరువుల తరలింపు రైల్వేలు రోజుకు 65 వ్యాగన్లు మాత్రమే కేటాయించినప్పటికీ, రోజుకు 84 వ్యాగన్ల చొప్పున లోడ్ చేశారు.

మన్నికలో ప్రజలకు ఇష్టమైన ఫ్రండ్స్, బియస్‌సీ, సియస్‌పీ ట్రాట్ బ్రాండ్ చెప్పులకు ఫ్రండ్స్ షూకంపెనీకి దయచేయండి.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
చదవండి

యస్. సి. వి. యస్. కళాశాల
చిలకలూరిపేట ఫోన్ నెం. 198 గుంటూరుజిల్లా.
నిర్వాహకులు: శ్రీ చిలకలూరిపేట విద్యాసంఘం, చిలకలూరిపేట.
మొదటి సంవత్సరం బి. ఏ. తెలుగు మీడియంలోను: బి. కాం. తెలుగు, ఇంగ్లీషు మీడియములలోను ఆంధ్ర యూనివర్శిటీ అనుమతికి లోబడి విద్యాభ్యాస ప్రవేశానికి విద్యార్థులనుండి దరఖాస్తులు ఆహ్వానింపబడుతున్నాయి.
కాలేజి ఆఫీసులో 4 రు॥ లు చెల్లించిగాని, రు॥ 4—50 లు యస్. ఓ. ద్వారా పంపినగాని దరఖాస్తును పొందండి.
ప్రిన్సిపాల్

ROTARY CLUB OF GUNTUR
Celebration of Teachers Day on 5-9-1975.
Are you a retired elementary or secondary school teacher? If so, are your PF and Pension account settled? If not, why don't you avail our services?
Sri B. Venkateswara Rao, M. Sc.
Secretary,
Lakshmipuram,
GUNTUR-522002.
Dr. P. Lakshmana Rao, M. D. FiCA.
President
Professor of Cordialogy
Govt. General Hospital
GUNTUR-522001.

రేపే విడుదల!
పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు నటించిన
పల్లెటూరిబావ

నేడే విడుదల!
ఉదయం ఆటతో
ధర్మేంద్ర నటించిన యాక్షన్ చిత్రం!
విజయవాడ శేషమహల్ [A-U]
మైజాగ్ గీత్ [A-U]
గుంటూరు, లిటిల్ కృష్ణా
త్వరలో పాలిరంభ చిత్రం! నూతన థియేటర్— మాధవ్, నెల్లూరు
మరియు పద్మిణీఆర్ట్స్... చిత్రా...వివేకవర్మ అశోక్‌కుమార్
ఏక్‌మహల్ హో సప్నోంకా

మంగళూరు పద్మశ్రీల కలయిక!



సెప్టెంబర్ 6 న విడుదల!
మ్యాట్నీతో
వైజాగ్....ప్రభాత్
కాకినాడ...ప్యారైస్ టాకీస్
ఏలూరు...శ్రీకృష్ణ పిక్చర్ ప్యాలెస్

నవరసాలొలికించే ఆంధ్రుల అందాల నటుడు
పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు అమెరికా నుండి వచ్చిన తర్వాత
నూతన తేజస్సుతో, నవయౌవనుడిగా పెండితెరపై ప్రప్రథమంగా కనిపించిన
"దాసరిబాబు" శతదినోత్సవ వేడుకల ప్రత్యేకరీలు చూసి ఆనందించండి!
పైవేడుకలో పద్మశ్రీ N.T. రామారావు.. కృష్ణ.. పద్మశ్రీ శివాజీగణేశన్...
పద్మశ్రీ భానుమతి.. మంజుల.. అంజలీదేవి.. సత్యనారాయణ.. రాజబాబు.. మరియు
నిర్మాతలు, దర్శకులు.. ఎంతోమంది టెక్నీషియన్లు, ఆర్టిస్టులు పాల్గొన్నపండుగను
మాదవీ కంబైన్స్
సుపుత్రుడు
చిత్రంతోపాటు చూపబడును!
దిగ్విజయంగా ప్రదర్శింపబడుతున్న కేంద్రములు:
గుంటూరు: శ్రీలక్ష్మీ పిక్చర్ ప్యాలెస్ | సికిందరాబాద్: రాజేశ్వరి | తిరుపతి: పళనిపిక్చర్ ప్యాలెస్
రిలీజెడ్: నవభారత్ వైజాం: శ్రీతారకరామ ఆంధ్ర: విశ్వశాంతి రిలీజ్

సుఖదాంపత్య జీవితం పొందండి!
భారత ప్రఖ్యాత డా. రాయ్ (Govt Regd)
నెర్వ్ స్పెషలిస్టుతో సంప్రతించండి.
శుక్ల నష్టము, శీఘ్రస్కలనము, సుఖవ్యాధులు, నపుంసకత్వము, హస్తప్రయోగమువలన నరములబలంహీనత్వము విదేశీ ఎలక్ట్రిక్ పెషిన్‌రోలు, మందులలోను చికిత్స చేయబడును. సంప్రదించువేళలు: ఉ॥ 8 నుండి మ॥ 1 గం॥ వరకు. సా॥ గం॥ 4-00 నుండి రాత్రి గం. 9-30 వరకు.
రాయ్ మెడికల్ హాల్
గాంధీనగరం—అలంకార్ టాకీస్ ఎదుట—విజయవాడ-3. ఫోన్: 74658

చుండి రంగనాయకులు కళాశాల
చిలకలూరిపేట
కావలెను
హిస్టరీ బోధించుటకు జూనియర్ లెక్చరర్ మరియు కామర్సు, సివిక్సులలో పార్ట్ టైము జూనియర్ లెక్చరర్స్ కావలయును. అభ్యర్థులు ఆయా సబ్జెక్టులలో మొదటి లేక రెండవ తరగతి పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలో కనీసము 50% మార్కులంటు తగ్గకుండా పొందినవారు దరఖాస్తులను సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వారికి 18-9-75 లోగా పంపవలయును. దరఖాస్తు కాపీలను జిల్లా విద్యాధికారి, గుంటూరు వారికి పంపవలయును. దరఖాస్తుదారులు స్వంత ఖర్చులపై 21-9-75 ఆదివారము ఉదయము 10 గంటలకు కళాశాలవద్ద జరుగు ఇంటర్వ్యూనకు హాజరు కావలెను.
చుండి సుబ్బారావు,
సెక్రటరీ & కరస్పాండెంట్
తేది 3-9-75

ప్రేక్షకుల అభిప్రాయం!
ఉమర్‌ఖైద్ కలర్ చిత్రం చూచిన ప్రేక్షకులంతా ఈ చిత్రం తెలుగులో నిర్మిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. ప్రేక్షకుల అభిప్రాయంతో ఏకీభవించి ఈ చిత్రాన్ని తెలుగులో నిర్మించడానికి భారీ ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చిత్రంలో పాత్రలకు తగ నటీనటులనెన్నిక ప్రేక్షకులే నిర్ణయించవలసిందిగా కోరుచున్నాం!
శ్రీ శైలపిక్చర్స్
గాంధీనగర్ * విజయవాడ-3
విజయవంతముగా నడుస్తోన్న కేంద్రములు:
విజయవాడ: అప్సర (A.C)
గుంటూరు: రంగమహల్
వైజాగ్: నవరంగ్
SUVARNA

హొలాలపై ప్రయోగాలు రుజువు చేసాయి...
ప్రగతి పథంలోని రైతులు ఒప్పుకున్నారు...
యహీకో
హైబ్రిడ్ జొన్న మరియు హెచ్చు దిగుబడి నిచ్చు వంగడముల ఉత్పత్తిదారులు



మహీకో జొన్నకు—మహీకో పరిశోధన నుంచి ఎమ్.ఎస్.హెచ్.-11, ఎమ్.ఎస్.హెచ్.-21, ఎమ్.ఎస్.హెచ్.-8 అను మూడు హైబ్రిడ్ జొన్న రకములు, మరియు సి.ఎస్.హెచ్.-1, సి.ఎస్.హెచ్.-5. బారీగా పొలాలలో ప్రయోగాలు జరిపిన పిమ్మటనే మహీకో పరిశోధిత హైబ్రిడ్ వంగడములు రైతులకు విక్రయించబడుచున్నవి. శతవత్సరాలుగా 'మహీకో' విత్తనముల నాణ్యతను పరిశీలిస్తుంది.
హితం: మీరు మహీకో విత్తనాలను కొంటున్నారంటే మార్కెటులో లభ్యమయ్యే విత్తనాలలో మిక్కిలి శ్రేష్ఠమైనవి కొంటున్నారన్నమాట. ఈ విత్తనములకు మహీకోవారి నాణ్యత రక్షణ మరియు పరిశోధన ఆధారములు. మహీకో విత్తనములు భౌతికముగాను వంశాంతరముగాను స్వచ్ఛమై, ఎక్కువ మొలకెత్తు గుణము కలిగియున్నవి.
త్వరపడండి మీ పొలములో మహీకో విత్తనములు నాటండి
గుర్తుంచుకోండి: నాణ్యమైన విత్తనమె యహీకో
మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్సు కం. లి., పోస్టు బాక్సు నెం. 27, జాల్నా (మహారాష్ట్ర)
వీరిని సంప్రదించండి. 1-1-781/ఉ, గాంధీ నగర్, (శ్రీత్ర థియేటర్) హైదరాబాదు-48. ఫోను: 63774. □ వసంతనగర్ పోస్టు విజయవాడ. ఫోను: 5349.
హైబ్రిడ్, మొక్కజొన్న, సజ్జ, వరి మరియు ఆముదం దిగుబడి నిచ్చు గోధుమ మరియు అలుగడ్డ విత్తనముల ఉత్పత్తిదారులు.
ARMS-MHS/J-2-80-TL

డిస్ట్రిబ్యూటర్స్:
మెస్సర్స్ రామా హైబ్రిడ్ సీడ్స్ కార్పొరేషన్ — ఖమ్మం
మెస్సర్స్ ఎర్రానితోటం రెడ్డి & సన్సు — వరంగల్లు.
మెస్సర్స్ నిమ్మల ప్రభాకరరెడ్డి & కంపెనీ — ఆదిలాబాద్.
కృష్ణాజిల్లా పంపిణీదారులు:
మెస్సర్స్ వద్దినేని హనుమంతరావు & కంపెనీ, కెనాల్ రోడ్, విజయవాడ.

విడుదలైన 21 రోజులలోనే రూ. 31,00,000
వసూలుచేసి ముందు మీ మనసుల్ని, తర్వాత మీ జేబుల్ని దోచుకుని రికార్డు సృష్టిస్తున్న మంచి దొంగ — "జేబుదొంగ"

సమతా ఆర్ట్స్
జేబుదొంగ
సౌందర్య క్రియేషన్స్ లక్ష్మీ కంబైన్స్
దర్శకత్వం: ఎ. మధుసూదనరావు నిర్మాతలు: V.R. యాచేంద్ర, K. పటర్జి
LAKSHMI PUBS

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor: Narla Venkateswara Rao. Resident Editor: Nandury Ramamohana Rao.